www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA








సంపుటి : 31, సంచిక : 187 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | MONDAY, 20 OCTOBER 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00


## పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గం

# మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి



- ఇందిరా మహిళా డైయిరీనా చిరకాల వాంఛ
- పథకం అమలుతో పదేళ్ల నా కల నెరవేరింది
- పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు
- త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**బోనకల్ అక్టోబర్ 19 ప్రజా దర్బార్ ప్రతినిధి**

పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయి రీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గం లో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతో పాటు గేద ⏭ తరువాయి 2లో..



# చీకటి వెలుగుల రంగేళి

## జీవితమే ఓ దీపావళి



- నేడు దీపావళి పండుగ
- ధనలక్ష్మి పూజలు, నోములు వ్రతాలు
- జిల్లా కేంద్రంలో జనాలతో రద్దీ
- జిల్లా కేంద్రంలో ఏర్పడిన టపాసుల దుకాణాలు

**ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:-**

ఆశ్వీజ బహుళ అమావాస్యనాడు వచ్చేది దీపావళి, ఈ పండుగ వస్తుంది అంటే వారం రోజుల నుండే ఇంటిని, మరియు వ్యాపారులు వారివారి వ్యాపార సముదాయాలనటిని శుభ్రం చేసి దీపావళి నాడు ప్రతి ఒక్కరి ఇండ్లలో, వ్యాపార సముదాయాలలో లక్ష్మీ పూజలు,కేదారిశ్వరా నోములు నిర్వహిస్తారు. ప్రతి ఇంటింటికి తోరణాలు, తీరైన పూలు, రంగులు వెదజల్లే తీరైన లైటింగులతో అలంకరిస్తారు. ఇండ్లలో నోములు లక్ష్మి పూజలు కోసం తీరైన పిండి వంటకాలు తయారు చేస్తారు. పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలలో ఉండే వారు సొంత గ్రామాలకు చేరుకొని పండుగను ఆనందోత్సవాల మధ్య టపాసులు టపాసులు కాలుస్తూ పండుగను జరుపుకుంటారు.పండుగ సందర్భంగా అరిసెలు గారెలు, బూరెలు, సకినాలు, రకరకాల పిండి వంటకాలు తయారు చేస్తారు. కుటుంబ సభ్యులు,మరియు కొత్త అల్లుళ్లతో పండుగ సందడిగా జరుపుకుంటారు.

### దీపావళి పండుగ వెనుక ఇతిహాసం

ద్వాపరయుగంలో ప్రాగోతిస్టపురం రాజదానిగా నరకాసురుడు పరిపాలన చేస్తూ దేవ, ⏭ తరువాయి 2లో..

# విద్య పై రాజీలేదు

- అంతర్జాతీయ ప్రమాణాలతో.. నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం
- బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**బోనకల్ అక్టోబర్ 19 ప్రజా దర్బార్ ప్రతినిధి**

మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో ⏭ తరువాయి 2లో..

# బోరజ్ ఆర్టీవో చెక్ పోస్టులో ఏసీబీ అధికారుల దాడులు

- ఉమ్మడి జిల్లాలో రూ. 1.36 లక్షల నగదు పట్టివేత
- ఏళ్లుగా చెక్ పోస్ట్ వద్దా ఇష్టారీతిన వసూళ్లు
- లక్షల్లో అక్రమ సంపాదన
- ప్రశ్నించిన వారికి ప్రైవేట్ వ్యక్తి చేతుల మీదుగా ముడుపులు






**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి అక్టోబర్ 19:**

తెలంగాణ రవాణా శాఖ సరిహద్దు చెక్ పోస్టులపై ఏసీబీ అధికారులు మెరుపు దాడులతో హడలెత్తించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారే వరకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న బోరజ్, బేల్ తరోడా, వాంకిడి రవాణా శాఖ చెక్‌పోస్ట్ లపై ఏకకాలంలో దాడులు నిర్వహించి లెక్కకు మించి వాహనాల నుండి డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బందిపై కేసులు నమోదు చేశారు. బోరోజ్ చెక్పోస్ట్ వద్ద ప్రైవేట్ సిబ్బంది మహారాష్ట్ర నుండి వచ్చే ⏭ తరువాయి 2లో..







# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు - తెలంగాణ విద్యా విప్లవానికి నాంది: బీపీ నాయక్

## రేవంత్ - భట్టి జోడీ చరిత్ర పుటల్లో నిలిచిపోతారు




**బోనకల్ అక్టోబర్ 19 ప్రజా దర్బార్ ప్రతినిధి**

లక్ష్మీపురంలోని లియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల క్షేత్ర పరిశీలనకు విచ్చేస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని హృదయపూర్వకంగా స్వాగతించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ ఈ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు - తెలంగాణ విద్యా విప్లవంకు మైలురాయి! కుల, మత భేదాలకు అతీతంగా, పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించి, రాష్ట్ర భవిష్యత్తును ఆకృతి చేస్తాయి. రూ. 21,000 కోట్లతో 105 స్కూళ్ల ప్రాజెక్ట్‌లో భాగంగా, భట్టి స్వస్థలం సమీపంలోని బోనకల్ మండలంలోని ఈ లక్ష్మీపురం స్కూల్ ఆదర్శ ప్రదర్శకంగా మారనుందని బీపీ నాయక్ అన్నారు.

# మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకుడు



**అలంపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 19 (ప్రజా దర్బార్):**

జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం, వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన గొల్ల లక్ష్మీదేవి ఆదివారం లోబీపీ వచ్చి అనారోగ్యంతో బాధపడుతూ..నిస్సహాయ స్థితిలో ఉండగా చలించిన వడ్డేపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి సూరి 108కు సమాచారం అందించి, మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటు కున్నారు.ఇది గమనించిన చుట్టు పక్కల ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేసి సంతో షించారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి అక్టోబరు 19**

జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు పర్యవేక్షణలో ఉండాలని కలెక్టర్ సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దీపావళి వెలుగులు ప్రతి ఇంటికి సంతోషం, ఆరోగ్యం, ఆనందాన్ని నింపాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

# మూడుచింతలపల్లి తహాసిల్దారు వెంకట నరసింహారెడ్డి బదిలీ



**శామీర్ పెట,అక్టోబరు19(ప్రజాదర్బార్):**

మూడుచింతలపల్లి మండల తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వెంకట నరసింహారెడ్డి బదిలీ అయ్యారు. సంవత్సరన్నర కాలంగా మూడుచింతలపల్లి తహసిల్దారుగా విధులు నిర్వహించిన ఆయనను ప్రభుత్వం కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేసింది. ప్రస్తుతం ఆయన స్థానంలో నూతన తహసిల్దార్ గా కాప్రా ఎమ్మార్వో గా పనిచేసిన సుచరిత రానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# పుట్టగొడుగుల్లా ఆసుపత్రులు..!

- ప్రైవేటు ఆసుపత్రుల నిలువు దోపిడి
- నిబంధనలు పాటించని నర్సింగ్ హెూంలు
- ఆసుపత్రులలో కనిపించని ఫీజుల వివరాల పట్టిక
- అవసరం లేకున్నా పలు రకాల వైద్య పరీక్షలు
- ప్రైవేటు ఆసుపత్రుల వైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు






**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ప్రైవేటు నర్సింగ్ హెూమ్ లు, ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలు పాటించాల్సిన ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు రోగుల నుండి దొరికిన కాడికి దోచుకోవడమే తప్ప సౌకర్యాలు కల్పించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. ఏ చిన్నపాటి రోగం వచ్చిన ఆసుపత్రికి వెళితే వైద్యానికి వేళల్లో బిల్లులు వేసి ముక్కు పిండి మరియు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఆ బిల్లులు కట్టలేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక కొన్ని ఆసుపత్రులలో డెలివరీ కోసం గర్భిణీలు వెళితే ఆసుపత్రి వారికి పెద్ద పండగ అని చెప్పుకోవచ్చు. ఆపరేషన్ తప్పనిసరిగా చేయాలి అంటూ గర్భిణి కుటుంబ సభ్యులను, బంధువులను భయాందోళనకు గురిచేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వెంటనే ఆపరేషన్ చేయకపోతే పరిస్థితి చేయి దాటిపోతుంది అంటూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ విధంగా ఆపరేషన్లు చేసి ఇష్టానుసారంగా బిల్లులు వేసి ప్రజల నుండి డబ్బును నిలువునా దోచుకుంటున్నారు. ఇక మందుల విషయానికి వస్తే లెక్క లేకుండా పోతుంది, మెడికల్ షాపుల వారికి పండగనే చెప్పుకోవచ్చు. ఆసుపత్రులలో చికిత్స కోసం వెళితే రోగికి అవసరానికి మించిన మందులు రాస్తూ వారి నుండి దొరికిన కాడికి దోచుకొని ఇష్టానుసారంగా మెడికల్ మాఫియాను నడిపిస్తున్నారు. వేలాది రూపాయలు మందులు రాసి ప్రజల నుండి ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు.

**ప్రతి జబ్బుకి టెస్టులే..**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు, నర్సింగ్ హెూం లకు, ల్యాబ్ లు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆరోగ్యశాఖ చట్టాలకు ఏమాత్రం విలువలు ఇవ్వడం లేదు అని చెప్పుకోవచ్చు. ప్రైవేటు ఆసుపత్రులలో వారు అందించే సేవలు వాటికి వసూలు చేస్తున్న ఫీజులను తెలిపే బోర్డులను తెలుగు మరియు ఇంగ్లీషు భాషల్లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడ కూడా ఆసుపత్రులలో ఈ నిబంధనలను నిర్వాహకులు పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్వాహకులందరికీ చట్టాలు తమ చుట్టాలుగా మారుతున్నాయని చెప్పుకోవచ్చు. చిన్నపాటి జ్వరం వచ్చిన దగ్గు వచ్చిన జలుబుతో వెళ్లిన వైద్యులు వివిధ రకాల పరీక్షలతో పాటు రక్త, మూత్ర లాంటి పరీక్షలతో పాటు స్కానింగ్ కూడా నిర్వహించాల్సి ఉంటుందని ప్రైవేటు వైద్యులు వారి ప్రిస్క్రిప్షన్ లో రాస్తున్నారు. దీనితో ప్రజలు తప్పని పరిస్థితుల్లో వారి బంధువులు ఆయా పరీక్షలు చేయిస్తూ తమ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. వచ్చిన జబ్బుకు రాసే మందుల ఖర్చులకు డబ్బులు కట్టడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో దానికి తోడు వైద్య పరీక్షలకు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని రోగులు మరియు వారి బంధువులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల వారు తమ క్లినిక్ లకు అనుబంధంగా ల్యాబ్ లు, స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలను వైద్య పరీక్షల పేరుతో నిలువునా దోచుకుంటున్నారు.

**కమిషన్ల కోసం అడ్డగోలుగా టెస్టులు..**

సీజనల్ ఏ చిన్నపాటి రోగం వచ్చిన, జ్వరం వచ్చిన ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే వారి జేబులు ఖాళీ అవుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యులు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలతో పాటు కొన్ని సందర్భాలలో స్కానింగ్ కూడా చేయించుకోవాలని వారు రోగులకు సూచిస్తున్నారు. మరికొందరు వైద్యులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి తమ వద్దకు వచ్చే ప్రతి పేషెంట్ కు అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని ల్యాబ్ సెంటర్లకు పంపిస్తున్నారు. కరోనా తరువాత పలు రకాల రోగాల బారిన పడుతున్నారని కావున తప్పనిసరిగా టెస్టులు చేయించుకోవాలని రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

**ప్రమాదం జరిగితే...**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఏదైనా ప్రమాదం జరిగి ఆసుపత్రులలో చేరితే వారి నుండి వేలకు వేలు బిల్లులు వేసి దొరికిన కాడికి దోచుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఆసుపత్రులకు వెళితే చిన్నపాటి వైద్యం చేసి వేల రూపాయల బిల్లులు వారి నుండి దోచుకొని మెరుగైన వైద్యం కోసం నగరానికి వెళ్లాలని వారే సూచిస్తారు. వారు చెప్పిన ఆసుపత్రులకు వెళితే అక్కడి నుండి కూడా ఆసుపత్రికి రోగులు చెల్లించే బిల్లులు కమిషన్ల రూపంలో



వీరి వాటా వీరికి వస్తుంది. కేవలం కమిషన్ల కోసం ప్రజల ప్రాణాలతో కొంతమంది చెలగాటమాడుతున్నారు. అలాంటి వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు..**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఇష్టానుసారంగా ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి, అయినా కానీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. తమ క్లినిక్ మరియు ఆసుపత్రులతో పాటు మెడికల్ షాపులను కూడా వారే సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. యాచారం మండలంలో క్లినిక్ లు, నర్సింగ్ హెూమ్, ల్యాబ్ లు, మెడికల్ షాపులు అడ్డగోలుగా ఏర్పాటు అవుతున్నాయని వైద్యశాఖ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రతి నెల సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సెంటర్ల వద్ద తనిఖీలు నిర్వహించడంతోపాటు లింగ నిర్ధారణ, డెంగి, ఇతర పరీక్షల విధానాలు సేకరించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అథారిటీ నివేదించాలి. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా పరీక్షలు నిర్వహిస్తే వారి అనుమతులను రద్దు చేయాలి. కానీ వారు ఇచ్చే కమిషన్లకు, కాసులకు కక్కుర్తి పడుతున్న సంబంధిత శాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీన్ని అలుసుగా తీసుకున్న ప్రైవేటు సెంటర్ల నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కల్పించుకొని ప్రతి నెల వారిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెట్టిన అక్రమ బాణసంచా షాపు



- బాణసంచా షాపు పర్మిషన్ ఒకచోట -పెట్టింది ప్రభుత్వ కాలేజీ స్థలంలో
- ఫోటోలు తీసిన జర్నలిస్టులపై షాపు యజమాని మోర్ల వంశీకృష్ణ వీరంగం
- నా ఇష్టం నేను ఎక్కడైనా పెడతా ఏం చేసుకుంటారో చేసుకోండి...
- నడిరోడ్డుపై వంశీకృష్ణ జర్నలిస్టులపై వీరంగం..
- నేను లా చదివా - నాకు అన్నీ తెలుసు అంటూ...
- సైకో లాగా వీరంగం వేసిన వంశీకృష్ణ

**ప్రజాదర్బార్ - బోనకల్ అక్టోబర్ 19**

బాణసంచా షాపు కోసం పర్మిషన్ ఒకచోట తీసుకొని అందుకు విరుద్ధంగా బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బాణసంచా షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు బాణసంచా షాపు ఫోటోలు తీసుకొని వెళ్లారు. సుమారు పావుగంట తర్వాత ఆ షాపు నాది అంటూ బోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, నేను లా చదివా అంటూ జర్నలిస్టుల వద్దకు వెళ్లి నడిరోడ్డుపై మోర్ల వంశీకృష్ణ వీరంగం సృష్టించిన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయము వద్ద ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి..బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బాణసంచా షాపు ఆదివారం వెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులు అనుమతి ఇచ్చిన చోటే బాణసంచా షాపు నిబంధనల ప్రకారం పెట్టుకోవాలి. కానీ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బానిసంచాయ షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు ఫోటోలు తీసుకొని వెళ్లారు. పావుగంట తర్వాత ఆ షాపు నాదేనని ఫోటోలు ఎందుకు తీసావ్ అంటూ ఫోటోలు వెంటనే డిలీట్ చేయాలంటూ లేకపోతే నీ అంతు చూస్తానంటూ జర్నలిస్టులపై మోర్ల వశీకృష్ణ వీరంగం వేశాడు. బాణసంచా షాపు నిబంధన ప్రకారం ప్రభుత్వ స్థలంలో ఉండకూడదని అందువలనే తాము ఫోటోలు తీశామని జర్నలిస్టులు చెబుతున్న వినిపించుకోకుండా నా ఇష్టం వచ్చిన చోట పెట్టుకుంటా మీరు ఎవరూ ఫోటోలు తీయటానికి అంటూ దౌర్జన్యానికి దిగాడు. నేనెవరో తెలుసా అంటూ జర్నలిస్టులపై వంశీకృష్ణ వీరంగం వేయటంతో అక్కడే ఉన్న కొంతమంది ఆశ్చర్యానికి గురయ్యారు. అది ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలం కాదు, అది కాలేజీ స్థలం అని చూపించు అంటూ వీరంగం వేశాడు. నేను లా చదివా, నేను కోర్టులోనే తేల్చుకుంటా అంటూ వంశీకృష్ణ సైకో లా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న కొంతమంది ఏమి జరుగుతుందోనని ఆందోళనకు గురయ్యారు. నేను అందరికీ డబ్బులు ఇచ్చానని,ఇక్కడే షాపు ఉంచుతానని నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అటూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగాడు. అధికార పార్టీ చెందిన వ్యక్తి అని అహంకారంతోనే వృత్తి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీసుకొని వెళ్ళిపోయినా జర్నలిస్టులపై ఆ తర్వాత జర్నలిస్టుల వద్దకు వెళ్లి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం మండల కేంద్రంలో చర్చనీయాంసముగా మారింది. బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారిని ఆనుకొని నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వెళ్లే మార్గంలో అత్యంత ప్రమాదకరంగా బాణసంచా షాపు పెట్టి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం పట్ల ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. నిత్యం ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే నడిరోడ్డు పక్కన అక్రమంగా అనుమతులు లేకుండా బాణసంచా షాపు పెట్టడమే కాక ఫోటోలు తీసిన జర్నలిస్టులను బెదిరిస్తూ దౌర్జన్యానికి పాల్పడటం ఆందోళనకారంగా మారింది. కేవలం అధికార పార్టీ అని అహంకారంతోనే వంశీకృష్ణ నడిరోడ్డుపై జర్నలిస్టులపై వీరంగం సృష్టించాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు మార్గంలో ప్రమాదకరమైన బాణాసంచా షాపు పెట్టి విలేకరులపై వీరంగానికి పాల్పడిన వంశీకృష్ణ తీరుపై మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

**కాలేజీ స్థలంలో బాణసంచా షాప్ కి అనుమతి ఇవ్వలేదు: పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి**

మోర్ల వంశీకృష్ణకు స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా గల వెంచర్ల లో అనుమతి ఇచ్చామని, బోనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో అనుమతి ఇవ్వలేదని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు. అనుమతి లేకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలో పెట్టిన షాపుని అక్కడ నుంచి తొలగిస్తామని తెలిపారు. అదేవిధంగా అనుమతి తీసుకొన్న స్థలంలోనే బాణసంచా షాపు పెట్టుకోవాలని షాప్ యజమానులకు ఆమె సూచించారు. అనుమతులు లేని చోట నుంచి షాపులను తరలిస్తామని తెలిపారు.

# చీకటి వెలుగుల రంగేళి

(మొదటి పేజీ తరువాయి)



మానవజాతిని ఇబ్బందులకు గురి చేసేవాడు ధర్మానికి భంగం కలిగించే పనులకు సహించని భూమాత, దేవతలు అందరూ కలిసి శ్రీకృష్ణుని విన్నవించుకుంటారు. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి ఆశ్వీయుజ చతుర్థి నాడు నరకాసురుని అంతం చేస్తాడు అది నరక చతుర్థి నరకాసుర వధనతరం వచ్చిన సత్యభామ కృష్ణులకు అమావాస్య (చీకటి రోజు) నాడు ప్రజలు దీపాలను వెలిగించి మంగళహారతులు ఇచ్చి భాజా భజత్రి లతో స్వాగతం పలుకుతారు. ఆనాటి నుండి దీపావళిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

**దీపాల వెలుగులు, టపాసుల మోతలు**

దీపావళి అనగానే వివిధ ఆకృతులలో ఉన్న ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తారు.వరుసగా మూడు నాలుగు రోజులపాటు దీపాలు వెలిగించి ఆ కాంతుల మధ్య వెలిగిపోతున్న గృహాలను చూసుకొని మురిసిపోతారు. అమావాస్య తిథి లక్ష్మీదేవికి ఇష్టం కావడంతో దీపాలు వెలిగించి అమ్మవారికి పూజలు చేసి ఆహ్వానిస్తే ధనలక్ష్మి కృప ఉంటుందని విశ్వసం. అనంతరం వివిధ రకాల టపాసులను కాల్చి చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందంగా గడుపుతారు.

**దీపావళి సందడి**

దీపావళి పండుగ సందర్భంగా వారం రోజుల నుండే పండుగకు కావలసిన సామాగ్రి లు కొనుగోళ్ల లో బిజీ బిజీ గా ఉన్నారు. ఆదివారం రోజున సందడి నెలకొందది. ప్రమిదలు, బంతిపూలు, ఇంటి అలంకరణ కోసం వాడే లైటింగ్ సెట్లు కొనుగోలు చేసేందుకు జనాలు జిల్లా కేంద్రానికి వచ్చారు. అలాగే పండుగ కావడంతో కిరాణా సముదాయాలలో రద్దీ నెలకొంది.

**జిల్లా కేంద్రం లో వెలసిన టపాసుల దుకాణాలు....**

దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జూబ్లీ మార్క్ లో టపాసుల దుకాణాలు వెలిశాయి. పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నుండి వచ్చి టపాసులు కొనుగోలు చేశారు.

# పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గం మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పంతులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్,విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ఖమ్మం

# విద్య పై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

# బోరజ్ ఆర్టీవో చెక్ పోస్టులో ఏసీబీ అధికారుల దాడులు

లారీల నుండి డబ్బులు వసూలు చేస్తుండగా, ఏసీబీ అధికారులు దాడి చేసి రూ. లక్షా 26 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.అటు నిర్మల్ జిల్లా బేల్ తరోడా వద్ద లెక్కకు మించి డబ్బులు వసూలు చేసిన రూ. 13 వేలు, కొమరం భీం జిల్లా వాకిడి చెక్ పోస్ట్ వద్ద రూ. 5,100 నగదును వారు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. రవాణాశాఖ అధికారులు ప్రైవేట్ సిబ్బందినీ నియమించుకొని పరిమితిని మించి అధిక లోడుతో వెళ్తున్న లారీల నుండి పర్మిట్ పర్మిట్ పేరుతో వేలకు వేలు వసూళ్లు చేస్తున్నట్టు తెలిసింది.ఆరు నెలల వ్యవధిలో అంతరాష్ట్ర చెక్‌పోస్టులపై ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం ఇది రెండవసారి.

**దాడులకు అక్రమ వసుల్లె కారణం..**

ఆదిలాబాద్ జిల్లాలోని బోరజ్ చెక్పోస్ట్ వద్ద గతంలోను ఈ విధమైన ఆకస్మిక ఏసీబీ అధికారుల దాడులు జరిగాయి. ముఖ్యంగా ఇక్కడ పిరమిడ్ పేరు తో మహారాష్ట్ర నుంచి ఇటు తెలంగాణ ప్రాంతం నుంచి మహారాష్ట్రకు వెళ్లే పలు వాహనాల వద్ద వేలకు వేల రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా వసూలు చేస్తున్నారని ఆరోపణలే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. నెలకు లక్షల్లో సంపాదన ఉండడంతో ఈ అక్రమ వసూళ్లు ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులే ఈ వసూళ్లలో ఎక్కువగా పాల్గొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో జరిగిన తనిఖీల్లోను కొద్దిపాటి నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకోగా, ప్రధాన చెక్పోస్ట్ వద్ద పెద్ద ఎత్తున వసూలు ఉన్నప్పటికీ తక్కువ మొత్తంలో నగదు పట్టుబడటం పై వారు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పటికీ బోర చెక్పోస్ట్ వద్ద రవాణా శాఖ అధికారుల కనుసన్నలలో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులు వేలకు వేలు వాహనదారుల నుంచి వసూలు చేసే లక్షల్లో అక్రమంగా డబ్బులు కూడా పెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**ప్రశ్నిస్తే ప్రైవేటు వ్యక్తి ద్వారా ముడుపులు..**

బోరజ్ చెక్పోస్ట్ వద్ద లక్షల్లో సంపాదన ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక్కడ పనిచేసే కొందరు రవాణా శాఖ అధికారుల కనులలో ప్రైవేట్ వ్యక్తులు పని చేస్తూ ఆయా వాహనాల వద్ద డబ్బు అక్రమ వసూళ్లలో కీలకపాత్ర పోషిస్తారు. కాగా ఈ విషయం తెలిసిన వారందరూ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించగా... ఇందులో కీలకంగా ఉన్నటువంటి ఓ ప్రైవేట్ వ్యక్తి వారి స్థాయిని నిర్ణయించి ముడుపులు అందజేస్తారు. ఇలా గత కొన్ని ఏళ్లుగా తంతు కొనసాగడంతో ఎవరు ఈ అక్రమ ఆదాయంపై ప్రశ్నించే ఆస్కారం లేకుండా పోయింది. కానీ ఈ విషయాన్ని పూర్తిగా గుర్తించిన ఏసీబీ అధికారులు తరచుగా పడపాదడపా దాడులు చేస్తూ అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ దాడులతో సంబంధిత అధికారులతో పాటు ప్రైవేటు వ్యక్తుల్లో గుబులు రేకెత్తిస్తోంది.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
MONDAY, 20 OCTOBER 2025

# బిగెక్స్ పత్తి పంటపై అవగాహన సదస్సు




**మునుగోడు అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**

నల్లగొండ జిల్లాలోని మునుగోడు మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన మాదగోని వెంకన్నకు చెందిన వ్యవసాయ పొలంలో టాటా కంపెనీ వారి బిగేక్స్ పత్తి విత్తనాలను రెండు ఎకరాలలో సాగు చేయగా ఆదివారం రోజున బిగేక్స్ ప్రతి పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా కంపెనీ ఉమ్మడి నల్లగొండ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిగేక్స్ అన్ని రకాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండి, అధిక వర్షాలను తట్టుకోవడంతోపాటు పెద్ద పెద్ద కాయలతో 80 శాతం ఐదు పచ్చల కాయలు కలిగి ఉండి, ఒక్కొక్క పచ్చలో 8 నుండి 9 గింజలు కలిగి, ఒక్క కాయలో పత్తి 8 నుండి 9 గ్రాముల బరువు కలిగి ఉండి, దగ్గర దగ్గర కాయలు మరియు పత్తి తీయడానికి సులువుగా మరియు అన్ని రకాల భూములలో వేసుకొని అత్యధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిగేక్స్ డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ మునుగోడు, వివిధ గ్రామాల రైతులు, కంపెనీ ప్రతినిధులు నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

### ఎస్సై బోయిని సౌజన్య




**బెజ్జంకి, అక్టోబర్ 19 (ప్రజాదర్బార్):**

బాణాసంచా విక్రయ దారులు తప్పనిసరిగా అను మతులు తీసుకోవాలని ఎస్సై బోయిని సౌజన్య తెలిపారు. దీపావళి పర్వదినం సం దర్భంగా మండలంలోని అన్ని గ్రామాల బాణాసంచా దుకాణ దారులు, బాణాసంచా విక్రయ దారులు అనుమతులు లేకుండా విక్రయించినట్లయితే టపాసులు స్వాధీనం చేసుకొని, చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సౌజన్య తెలిపారు. విక్రయదారులు ముందుగా సిద్దిపేట ఏసిపి వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. నియమ నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయాలు జరగాలని ఎస్సై సౌజన్య తెలిపారు.

## కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బండ లింగాపూర్ విద్యార్థులు



**మెట్పల్లి టౌన్ అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**

జగిత్యాల జిల్లా బండలింగపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా వారికి ఆదివారం ప్రశంసా పత్రాలు అందించారు. జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ అధ్వర్యంలో బండలింగాపూర్ గడి ప్రాంగణంలో బెల్ట్ పరీక్షా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన 30 మంది కరాటే విద్యార్థులకు, ఉత్తమ ప్రతిభా పురస్కారాలు, బెల్టులు, ప్రశంసా పత్రాలు కరాటే మాస్టర్ నవీన్ అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు నవీన్, ఆర్. రమేష్, రాజు, ఈశ్వర్ ప్రసాద్, జి. రమేష్, విక్రమ్, మల్లేశం, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## స్థానిక శివాలయంలో మాస కల్యాణ మహోత్సవం



**మేళ్ల చెరువు అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి స్వయంభు శంభు లింగేశ్వర స్వామి మాస కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం మహన్యాస రుద్రాభిషేకము మాస కళ్యాణ మహోత్సవం జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి నాగల శంబిరెడ్డి ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శబ్బిరెడ్డి ఆలయ అర్చకులు శివ విష్ణువర్ధన్ శర్మ శివ ధనంజయ శర్మ ఆలయ సిబ్బంది కూన్ రెడ్డి కొండారెడ్డి లంకమల్ల నరసింహారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్



**బోనకల్లు అక్టోబర్ 19 ప్రజా దర్బార్ ప్రతినిధి**

క్ష్మీపురంలోని యంగ్ ఇం డియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల క్షేత్ర పరిశీలనకులి విచ్చేస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి శ్ర మల్లు భట్టి విక్రమార్క హృదయపూర్వకంగా స్వాగతించి, శుభాకాంక్షలు తెలిపి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మరియు మండల నాయకులు.

# తెలంగాణ బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

**బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుజారి రాఘవేందర్ ఆధ్వర్యంలోసంపూర్ణ మద్దతు తెలిపిన మండల బీసీ నాయకులు**

**నిరసన తెలిపిన మండలంలోని అన్ని గ్రామాల బీసీ నాయకులు**






**తలకొండపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి అక్టోబర్ 19**

తలకొండపల్లి మండల కేంద్రంలో రాలితో విజయవంతం చేశారు తెలంగాణలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా బీసీ సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, బీసీ సంఘాలకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ బంద్ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనల గళాన్ని వినిపిస్తుండడంతో, తలకొండపల్లి మండలం కేంద్రంలో బిసి నాయకులు మరియు ఇతర దళిత సంఘంనాయకులు ఎస్టి నాయకులులతో కలిసి బీసీ బందుకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో పాత్ర, అన్ని పార్టీల నాయకులు పోరాటం ఎంతో విశేషమైనదంటూ, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు బీసీ న్యాయవాదులందరూ, ఇతరులందరిని కలుపుకుని ప్రభుత్వాలు దిగివచ్చి 42% రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగించాలని, రిజర్వేషన్లు అమలు విషయంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలంగాణ బంద్ కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, పద్మ నరసింహ ,నిర్మల శ్రీశైలం గౌడ్, కుమ్మరి శంకర్ ,బకి కుమార్, కటికల శేఖర్ ,బోసు వెంకటయ్య, రవి గౌడ్ , బొల్లు యాదగిరి ,శానమోని పాండు ,చంద్రయ్య, రమేష్ , పద్మ అనిల్ ,శ్రీకాంత్ గౌడ్ , జ్యోతియ్య ,పుట్టపాండు, అంజయ్య గుప్తా, కాటిక నరేష్ ,కటికల పాండు ,ఎమ్మార్పీఎస్ కృష్ణ ,కుమార్ ,వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిపై బీఆర్ఎస్ నాయకుల మండిపాటు



**బెజ్జంకి,అక్టోబర్ 19(ప్రజాదర్బార్):**

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మండల బీఆర్ఎస్ నాయకుల మండిపడ్డారు.మండలంలోని గుండారం గ్రామంలో గల మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ ఇటీవల కాంగ్రెస్ నాయకులు ముట్టడించి,రాళ్ళు రువ్విన నేపథ్యంలో ఆదివారం మండలంలోని సత్యర్జున ఫంక్షన్ హాల్ లో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారం ఉందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరైంది కాదన్నారు.మా సహనాన్ని పరిశీంచొద్దని అన్నారు.భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో వస్తుందని గుర్తు పెట్టుకోవాలని వారు అన్నారు.రసమయి ఫామ్ హౌస్ పై ఇప్పటి వరకు మూడు సార్లు కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని తెలిపారు.మేము సహనం కోల్పోతే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల అభివృద్ధిలో పోటీ పడాలని కానీ దాడులు చేయించొద్దని వారు తెలిపారు.దాడికి యత్నించిన కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్,తిరుపతి, కచ్చు రాజయ్య,ఎలుక దేవయ్య, బిగుళ్ల మోహన్,బిగుళ్ల సుదర్శన్, ఎల శేఖర్ బాబు,భూమయ్య, బీఆర్ఎస్ యువజన నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం

## - ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నూనేటి శ్యామ్




**ములుగు, అక్టోబర్ 19(ప్రజాదర్బార్):**

ములుగు మండలములోని జగ్గన్నపేట గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ IV, యూనివర్సిటీ ఆర్ట్స్ & సైన్స్ కాలేజీ, కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏడు రోజుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు యూనిటీ శ్యామ్ హాజరై మాట్లాడుతూ ఏడు రోజుల శిక్షణ శిబిరంలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు గ్రామంలో చేపట్టిన మొక్కలు నాటడం పరిశుభ్రత మహిళా సంఘాలతో భేటీ చర్చ అవగాహన కార్యక్రమాల పాటల చేసిన కృషిని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలను మునుముందు కొనసాగించాలని అన్నారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అజ్మీరా రమేష్ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల క్రమశిక్షణ, సేవా భావం, సమాజం పట్ల చూపిన నిబద్ధతను ప్రశంసించారని ,విద్యార్థులు ఈ సేవా మనోభావాన్ని కొనసాగిస్తూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.వాలంటీర్లు కృతజ్ఞతా ప్రసంగం చేసి తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరి స్వచ్ఛందసేవ నిర్వాహకులు శ్రీనివాస్, గిరిజన కళాశాల అధ్యాపకురాలు ఎన్ .లలిత, గిరిజన పాఠశాల వార్డెన్ బి. అనిత, గ్రామ వైద్యులు శంకర్ గ్రామ కారోబార్ సాంబయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.




# శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ మహా కుంభాభిషేకం ఘనంగా ముగిసింది



**నిజామాబాద్ అక్టోబర్ 19: ప్రజా దర్బార్ ప్రతినిధి:**

బాసరలోని శ్రీ శృంగేరి శంకరమఠం వారిచే నిర్వహించబడిన శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్టా మరియు శిఖర మహా కుంభాభిషేక మహోత్సవం భక్తి, ఆధ్యాత్మికత మరియు సాంస్కృతిక వైభవంతో ఘనంగా ముగిసింది. ఆదివారం ఉదయం 8:30 గంటలకు, శ్రీశ్రీశ్రీ జగద్గురు విధుశేఖర భారతీ మహాస్వామి సన్నిధానం వారు తమ అమృతహస్తములతో శ్రీ లలితా చంద్రమౌళీశ్వర స్వామి వారి ప్రతిష్ఠా మరియు శిఖర మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టం సందర్భంగా వేదఘోషాలు, మంత్రోచ్చారణలు, హోమాలు, పూర్ణాహుతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. ఈ మహోత్సవంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మరియు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని జగద్గురువుల దివ్య ఆశీర్వచనాలను స్వీకరించారు. ఈ మూడు రోజుల మహోత్సవంలో రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని దైవదర్శనం పొందారు. ఈ సందర్భంగా శృంగేరి శంకరమఠం - బాసర ట్రస్ట్ సభ్యులు, వేదపండితులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అన్ని వర్గాల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





## పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు అరెస్టు

**గోవిందరావు పేట,అక్టోబర్ 19(ప్రజా దర్బార్)**

మండల కేంద్రంలో ఆదివారం చల్వాయి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేయగా 07 గురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు.వారి వద్దనుండి 73,020 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడినట్లయితే అట్టి సమాచారాన్ని. ఈ క్రింది 8712670085, 8712670086 ఫోన్ నంబర్లకు లకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు.

## జర్నలిస్టులకు సన్మానం




**చిట్యాల అక్టోబర్ 19(ప్రజాదర్బార్)**

చిట్యాల మండలంలోని జర్నలిస్టులకు మలిదశ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు కూతురు క్లింకారతో కలిసి పలువురు జర్నిస్టులను సన్మానించి జ్ఞాపికను అందజేసి మాట్లాడారు.సమాజంలోని సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా ప్రజల గళాన్ని పాలకులకు వినిపించడంలో పాత్రికేయుల కృషి వెలకట్టలేనిదని అన్నారు.సమాజ సమస్యలను ప్రజలకు చేరవేసే బాధ్యత పాత్రలో పనిచేస్తున్న పాత్రికేయుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకున్న డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి

**- సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున్ నాయక్**

**- ప్రముఖ వ్యాపారవేత్త తిరుపతి రెడ్డి**



**రంగారెడ్డి 19 అక్టోబర్ (ప్రజాదర్బార్):-**

కలియుగ కాలంలో కష్టాల నుండి మానవాళిని రక్షించడానికి భగవంతుడు తిరుపతిలో స్వయంగా వెలసి మానవ జాతిని కాపాడిన కలియుగ వైకుంఠ దేవుడు వెంకటేశ్వరుడని అని డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున్ నాయక్, వ్యాపారవేత తిరుపతి రెడ్డి మిత్రులు కలిసి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విష్ణువు రూపమైన వెంకటేశ్వరుడికి అంకితం చేయబడిందన్నీ అన్నారు. కలియుగ కాలంలో పరీక్షలు, కష్టాల నుండి మానవాళిని రక్షించడానికి భగవంతుడు ఇక్కడ స్వయంగా వెలిసాడని నమ్ముతారని అన్నారు.అందువల్ల ఈ ప్రదేశానికి కలియుగ వైకుంఠం అనే పేరు కూడా వచ్చిందన్నీ అన్నారు.ఇక్కడ ఉన్న భగవంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవం అని, ఆలయాన్ని తిరుమల ఆలయం, తిరుపతి ఆలయం, తిరుపతి బాలాజీ ఆలయం అని, వెంకటేశ్వరుని బాలాజీ, గోవింద, శ్రీనివాస అనేక ఇతర పేర్లతో పిలుస్తారన్నీ అన్నారు.

## కలెక్టర్ చొరవతో ఉద్యోగాలు




**చంద్రుగొండ అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

చంద్రుగొండ మండల పరిధిలోని బెండలపాడు గ్రామానికి చెందిన ధరావత్ రమేష్,కోడెం వెంకటేష్,సోడే గోపాలస్వామి ముగ్గురు వ్యక్తులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు స్కిల్ ఇండియా అనే ప్రోగ్రామ్ కి ఎంపిక అయ్యారు. యువకుల్ను మాట్లాడుతూరీ వుడ్ అండ్ ఫర్నిచర్ ఇండస్ట్రీస్ లో మూడు నెలలు సర్టిఫికెట్ తో కూడిన శిక్షణ పొందినాము అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఉద్యోగ అవకాశాలు ఈ సర్టిఫికెట్ తో పొందవచ్చు అని త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో ప్రముఖ కంపెనీ అభిమన్య వుడ్ అండ్ డోర్స్ ఇండస్ట్రీస్ ఉద్యోగాలు ఇస్తామని తెలియజేశారు. మమ్మల్ని ప్రోత్సహించి ఉన్నతమైన స్థాయికి తీసుకెళు న్నటువంటి జిల్లా కలెక్టర్ కి గ్రామంలో మా ప్రతిభను చూసి కలెక్టర్ కి విన్నవించిన జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు

## గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు టెండర్లు శంకుస్థాపన రావిరాల నుండి మున్నూరు వరకు 51 కిలోమీటర్లు పనులు ప్రారంభం శంకుస్థాపన చేసిన భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేంత వరకు పని చేయవద్దని రైతులు అల్టిమేట్




**ఆమనగల్ ప్రతినిధి అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్మండలంలోని రావిరాల నుండి కందుకూరు మీదుగ ఎక్వాయి పెల్లి మర్రి పెల్లి ఆకుతోట పెల్లి నుచ్చు కుంట మీదుగా కొండ రెడ్డి పెల్లి మున్నూరు వరకు 52.2 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణ పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం . ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఆమోదములు జరుగుతున్న రావిరాల నుండి మున్నూరు వరకు 147 కిలోమీటర్లు అన్ని పనులు చక చక జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలు అంచనా 7500 కోట్లు కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు పంపడం త్వరలో ఆమోదం జరిగే అవకాశాలు ఉన్న సంబంధిత రెవెన్యూ అధికారులు గానీ హెచ్ఎండిఏ అధికారులు గాను భూములు కోల్పోయిన రైతులను ఎవరు వారికి నష్ట పరిహారం ఇవ్వకుండా వారి పనులు చక చక సాగుతున్నాయని భూమి కోల్పోయిన రైతులు మా భూములకు నష్ట పరిహారం ఇచ్చేంతవరకు పనులు చేయనీయమని ప్రభుత్వానికి అల్టిమేటం ఇస్తున్నారు కావున రెవెన్యూ అధికారులు కానీ అధికారులు గానీ రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు మా భూమిలో ఎలాంటి పనులు చేయవద్దని రెవెన్యూ ఆర్డీవో కలెక్టర్ హెచ్ఎం హెచ్ఎండిఏ అధికారులకు రైతులను ఆదుకోవాలని మా ఎమ్మెల్యే చొరవ తీసుకొని భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించగలరని ఇప్పించిన వెంటనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేను రైతులు కోరుతున్నారు.

# ఎన్నికల్లో ఓట్లు రాబట్టేందుకే బీసీ నినాదమా...?

బీసీల మద్దతు పొందెందుకే రిజర్వేషన్ల డ్రామానా..

42 శాతం రిజర్వేషన్ల బిల్లు అమలు పొందేనా?

బంద్ వల్ల ప్రయోజనం ఎవరికి..?

ముమ్మాటికి బీసీలకు జరిగేది అన్యాయమే..!





**కొత్తూరు అక్టోబర్ 19( ప్రజా దర్బార్):**

"గుమ్మడికాయ దొంగలు ఎవరు అంటే భుజాలు చర్చుకుంటున్నారట" వెనకటికి ఈ సామెత పెద్దలు చెప్పుకునేవారు. అచ్చం ఈ సామెత బీసీ బందులో పాల్గొన్న అన్ని పార్టీల వారికి వర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లపై బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 18న జరిగిన బందుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ రోడెక్కాయి. కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ కు తోడు వామపక్ష పార్టీలు సైతం బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా నిలిచాయి. ఎవరిపై ఈ బంధు చేశారో ఈ బంధువల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తారో అర్థం కాని విచిత్ర పరిస్థితి బీసీ కులాల్లో తీసుకువచ్చారు.

**ఇచ్చేది ఎవరు..? తప్పించేది ఎవరు..?**

42 శాతం రిజర్వేషన్ ఇచ్చేశామంటూ రాష్ట్ర పాలకులు అలా సాధ్యం కాదు అంటూ కేంద్ర పాలకులు బీసీ రిజర్వేషన్లపై తలోదిక్కు లాగుతుంటే బీసీలకు ఫలాలు దక్కేది దేవుడెరుగు రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తుంటే ఆ రిజర్వేషన్లలో 11 శాతం ముస్లిం మైనారిటీలే ఉన్నారని అది రిజర్వేషన్ల ప్రక్రియకు విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం కూడా 50 శాతం రిజర్వేషన్లు మించకూడదని తీర్పు ఇచ్చిందని కేంద్ర ప్రభుత్వం ఆరోపిస్తుంది.

**బందుకు మమ అనిపించేలా..**

బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ బందుకు అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాల నాయకులతో కలిసి ధర్నాలు పాల్గొన్నామా పోయామా అన్నట్లుగా మమ అనిపించేశాయి. అసలు రిజర్వేషన్ల అమలుకై రాజకీయ పార్టీలు చేస్తున్నంగా మా ఇంత అంతా కాదు. ఇందులో దొంగ ఎవరో దొర ఎవరు తెలియని పరిస్థితి నెలకొంది.

**స్వచ్ఛందంగా బీసీలకు మద్దతిచ్చిన ప్రజానీకం..**

బీసీ రిజర్వేషన్లకు ప్రజానీకం స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని చెప్పాలి. బీసీ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రజలు స్వచ్ఛందంగా వారి దుకాణ సముదాయాలను మూసివేసి బీసీలకు మద్దతుగా నిలిచారు.

**23 నా జరిగే క్యాబినెట్‌లో కొలిక్కి వచ్చేనా.?**

దేశ అత్యుత్తమ న్యాయస్థానం 50 శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహించుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 42 శాతం రిజర్వేషన్లు ప్రక్రియ సాధించేంతవరకు ఎన్నికలు నిర్వహించబోమని అంటూ బీసీ జేఏసీ సంఘాల బందుకు మద్దతును ప్రకటించింది. బీసీ జేఏసీ సంఘాల మద్దతుకు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, వామపక్ష పార్టీలు, అన్ని సంఘాలు ఏకకంఠంతో మద్దతును తెలిపాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23న మరోమారు క్యాబినెట్లో ఎన్నికల విషయంలో ప్రస్తావిస్తారనే చర్చలు బలంగా వినిపిస్తున్నాయి ఈ సమావేశంలో కనీసం కొలిక్కి వచ్చేనా అన్న సందేహాలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి.

**ముందు సర్పంచ్ ఎన్నికలు..?**

ఈనెల 23న జరిగే క్యాబినెట్‌లో సర్పంచి ఎన్నికలపై ప్రస్తావించే సమాలోచనలు ఉన్నాయని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు సర్పంచ్ ఎన్నికలను నిర్వహించి ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించాలని ప్రతిపాదనలో ఉన్నట్లు తెలుస్తోంది. క్యాబినెట్‌లోని మంత్రులు సైతం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని పట్టుపట్టినట్లు తెలుస్తోంది.

**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రభావం పడనుందా...?**

రాష్ట్రంలో హోరాహోరీగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికల బిసి రిజర్వేషన్ ప్రభావం కూడా పడనుందా అనే సందేహాలు ప్రజల్లో లేకపోలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తారని లేని పక్షంలో మళ్ళీ 42 శాతం రిజర్వేషన్ తెరపైకి తీసుకొస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను చైతన్యపరుస్తాం

ఆదివారం మద్యం, మాంసం ముట్టమని తీర్మాణం

యాదవులు రాజకీయ శిక్షణతరగతుల్లో పాల్గొనాలి

యాదవసంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొమురయ్య



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, అక్టోబర్ 19 (ప్రజాదర్బార్):**

రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యాదవులను నిలబెట్టి గెలిపించుకుంటామని ఉమ్మడి కరింనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సౌగాని కొమురయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేషం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాజకీయాలను శాసించేస్థాయికి యాదవులను సంఘటితం చేస్తామని ధీమావ్యక్తం చేశారు. జనాభా పరంగా 22శాతం యాదవులు ఉన్నారని, కానీ రాజకీయ అవకాశాలు మాత్రం లభించడంలేదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ ఔత్సాహికులకు ఎన్నికల్లో గెలవడమెలా అనే విషయమై మోటివేటర్సుతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 24న శుక్రవారం కరింనగర్ చెంజర్ల వద్దగల ఫాంహౌజులో ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు శిక్షణతరగతులు జరుగుతాయన్నారు. ఎన్నికల్లో పోటీపడాలనుకుంటున్న యాదవ నేతలు శిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతీ ఆదివారం యాదవులేవరు కూడా మద్యం, మాసం ముట్టవద్దని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, దుండు రాజయ్యయాదవ్, తమ్మడబోయిన ఓదెలు, కుమార్ యాదవ్, నాగారపు సత్యనారాయణ, చిలారపు పర్వతాలు, మేకల రాజేందర్, అట్ల సాగర్, రాజం మహంతక్రిష్ణ, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బత్తిని లక్ష్మన్, గొడుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

రాజగోపాల్ పేట ఎస్ఐ టి వివేక్




**నంగునూరు, అక్టోబర్ 19 (ప్రజాదర్బార్):**

ముందస్తుగా నంగునూరు మండలం ప్రజలకు, ప్రతినిధులకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై టి. వివేక్ తెలిపారు. దీపావళి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల బాణాసంచా దుకాణదారులు, బాణాసంచా విక్రయదారులు అనుమతులు లేకుండా విక్రయించినట్లయితే టపాసులు స్వాధీనం చేసుకొని, చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వివేక్ తెలిపారు. విక్రయదారులు ముందుగా సిద్దిపేట ఏసిపి వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. నియమ నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయాలు జరగాలని ఎస్సై టి. వివేక్ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**మక్తల్ అక్టోబర్ 18 ప్రజా దర్బార్**

మక్తల్ నియోజకవర్గం మక్తల్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989 - 1990 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ... బీవీఎన్ స్కూల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి, తమ గురువు బస్వరాజ్ ను శాలువాతో సత్కరించారు. అంతకుముందు చిన్నారులు కావేరి దీక్షిత్ నృత్య ప్రదర్శన, అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత యోగ క్షేమాలు తెలుసుకుని, పూర్వ స్మృతులు నేమరువేసుకున్నారు. సమాజ సేవ కోసం తోచిన స్థాయిలో సహకరించాలని తీర్మానించారు. కార్యక్రమంలో మిత్రులు అరవింద్, చారి, నర్సింలు, మోహన్ బాబు , అంజి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు



**దండేపల్లి, అక్టోబర్ 19(ప్రజా దర్బార్) :**

నాయి బ్రాహ్మణుల కుల దైవమైన శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దన్వంతరి చిత్ర పటానికి నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కంది శంకరయ్య పూలమాలవేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్తులు అందరూ శ్రీ వైద్య నారాయణ ధన్వంతరిని ప్రతిరోజు పూజించాలని ప్రతి షాపులో ఫోటో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు పసుపునూటి రమేష్, నడిగొట్టు శేఖర్, మండల మల్లేష్, పసుపునూటి తిరుపతి ,మద్రిపల్లి వెంకటేష్, రమేష్, శ్రీధర్, ముత్యాల రాజన్న, సాయిరాం, చిట్యాల రాజన్న, మామిడాల మొగిలి పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా బంద్ సంపూర్ణంగా విజయవంతం

బందులో పాల్గొన్న పార్టీలకు ప్రజా సంఘాలకు కార్మిక సంఘాలకు విద్యార్థి సంఘాలకు యువజన సంఘాలకు ఆయా కుల సంఘాలకు ధన్యవాదాలు



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19( ప్రజా దర్బార్ ):**

గద్వాల జిల్లా కేంద్రంలో బీసీ రిజర్వేషన్లపై జరుప తలపెట్టిన బందు సంపూర్ణంగా విజయవం తమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని పార్టీలు ప్రజాసం ఘాలు వివిధ సంస్థలు బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటలకే ఆర్టీసీ బస్సు డిపో దగ్గర ప్రారంభ మైన బంధు పట్టణము లోని వ్యాపార సంస్థలన్నీ సంపూర్ణం గా బంద్ పాటించాయి అన్ని రాజకీ య పార్టీలు సంస్థలు ప్రజాసంఘా లు వారి వారి శ్రేణులతో పట్టణంలో ఊరేగింపులు జరిపి బందును విజయ వంతం చేశాయి. ఈ సంద ర్భంగా అఖిలపక్ష కమిటీ అన్ని పార్టీలను అన్ని సంఘాలను గత రెండు రోజు లుగా సమన్వయపరిచి బందు విజయవంతం కావ డానికి తీవ్రంగా కృషి చేసింది దీంతో సంపూర్ణ బంద్ జరిగింది విడివిడిగా కలివిడిగా కలిసిమెలిసి బందు పాటిస్తూనే ఎవరి ఉనికిని వారు చాటుకోవడం ఇందులో కొసమెరుపు అన్ని పార్టీలు ముక్తకంఠంతో బీసీల రిజ ర్వేషన్లు అమలు చేయాలని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే దాకా వదిలిపెట్టేది లేదని ఆయా పార్టీల నాయకులు బందుకు సంపూర్ణ మ ద్దతు ప్రకటించడం కాదని ఆచర ణలో నిజాయితీని నిరూపిం చుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి పార్లమెంటులో బిల్లు చేయకుండా బీసీల రిజ ర్వేషన్లు ఎలా అమలు అవుతా యని వారు ప్రశ్నించారుకేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసి రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రజలు డిమాం డ్ చేస్తున్నారని ఆయా పార్టీల నా యకులు పేర్కొన్నారు. రిజర్వేషన్లు అమలు చేసేదాకా అఖిలపక్షాలను పార్టీలను ఏకం చేసి ఢిల్లీలో తమ నిజాయితీని నిరూపించుకోవాలని ప్రజాసంఘాలు కోరాయి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్టిసి అధికారులు ఒక్క బస్సులు కూడా బయటకి పంపకుండగా బందు పాటించడం అందుకు పోలీసు అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున బందుకు వచ్చి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా బందు జరగడానికి సహకరించారు ముఖ్యంగా మొత్తం సమాజం ఏకమై బీసీల బందుకు రావటం బీసీల విజయానికి నిదర్శనమని సమాజంలో బీసీల రిజర్వేషన్ ఎంత అవసరం ఉందో ఈ బందు తెలియజేస్తుందని అన్ని పార్టీలు చిత్తశుద్ధితో భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్ కోసం పాటుపడాలని అందరూ కోరటం శుభసూచకం ఈ బందులో అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేసినందుకు అఖిలపక్ష కమిటీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నది ముఖ్యంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా ప్రతినిధులు బంద్ మొత్తం కవర్ చేసినందుకు వారికి కూడా అఖిలపక్ష కమిటీ కృతజ్ఞతలు తెలుపుతున్నది.

# ఉన్న వర్గాలకే పార్టీ పదవులు బీసీ రిజర్వేషన్లు వర్తించవా..

## రాష్ట్ర కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని పదవి బీసీలకే కేటాయించాలి



**ఆమనగల్ ప్రతినిధి అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నతి పరిశీలకులు గతంలో చేసిన వారి వర్గానికి కాకుండా కొత్తగా రంగారెడ్డి జిల్లాలో విలీనమైన మహబూబ్నగర్ నుంచి మహేశ్వరం కందుకూరు కర్తాల్ ఆమనగల్ మాడుగుల తలకొండపల్లి మండలాల నాయకులు బీసీ వర్గానికి కేటాయించాలని పరిశీలకు వినతి సమర్పించడం జరిగినదని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి గత 20 సంవత్సరాల నుండి పార్టీ సేవలు చేస్తూ పార్టీ ఎన్నికల్లో అన్ని వర్గాలను కలుపుకొని పార్టీ ఉన్నది కొరకు పార్టీ గెలుపు కొరకు అహర్నిశం పోరాడినటువంటి చల్ల నరసింహారెడ్డి నామినేట్ పదవులు చైర్మన్లు ఇవ్వడం జరిగినది అది గమనించినటువంటి అఖిలభారత కాంగ్రెస్ రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశ ప్రతినిధిగా చల్లా వంశీచందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ రాష్ట్ర ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు సుదీర్ఘ ఆలోచన చేసి ఏకచిత్రాధిపతిగా ఉన్నటువంటి నాయకులకు చమర చరమగీతం పాడి పార్టీలలో పార్టీ కార్యక్రమంలో గత 15 సంవత్సరాల నుండి పార్టీ సేవలు చేస్తూ క్రియాశీల కార్యకలాపాలు చేస్తూ ఇలాంటి లాభపక్ష లేకుండా పార్టీ మనల్ని పొందినటువంటి కర్తాల్ గ్రామానికి చెందినటువంటి ఐ ల శ్రీనివాస్ గౌడ్ కుటుంబం వారి కుటుంబం తాత ముత్తాతలు గత 50 సంవత్సరాల నుండి పార్టీ కొరకు అహర్నిశలు పోరాడి పార్టీకే ఓట్లు వేసి క్షేమం కొరకు యువకుడు చదువుకున్న మేధావి అన్ని రంగాల్లో పార్టీ కార్యక్రమాల్లో అవలీలగా అర్థం చేసుకుని కార్యక్రమాలు దిగ్విజయం విజయం చేయుటలో తనకు తానే దిట్టా పార్టీ నాయకులలో పార్టీ కార్యకర్తల్లో మనసులో మెదులుతున్న నిత్య సత్యం నగ్నసత్యం అందువల్లే రంగారెడ్డి జిల్లాలో కర్తాల్ మండల్ లో బ్లాక్ కాంగ్రెస్లో ఎంపిటిసి మెంబెర్ గా తెలంగాణ కాంగ్రెస్ సభ్యునిగా గత పది సంవత్సరాల నుండి కొనసాగుతూ కార్యకర్తలు నాయకులు మన్నాళ్ల పొందుతున్న నాయకుడే ఐల శ్రీనివాస్ గౌడ్ అని తేటతెల్లమగుచున్నది కావున రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు గత 30 సంవత్సరాల నుండి ఉన్న వర్గాలకే జిల్లా కాంగ్రెస్ పదవి ఉన్నందున ఇప్పుడు బీసీ రిజర్వేషన్ చట్టం అమలు చేయనిపత్యంలో కంకణం కట్టుకున్నటువంటి రాష్ట్ర కాంగ్రెస్ ఎప్పటికైనను బీసీల మొగ్గుచూపుతో బీసీలకు న్యాయం చేయాలని వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లు మనకు రావాలంటే బీసీ వర్గానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఐల శ్రీనివాస్ గౌడ్ కి ఇవ్వాలని కార్యకర్తలు నాయకులు అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓసి వర్గాలు కూడా ఐల శ్రీనివాస్ గౌడ్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నారు అదేవిధంగా చల్లా వంశీచందర్ రెడ్డి అనుచరుడు బీసీ వర్గీయుడు అందరికీ మనల్ని పొందినటువంటి శ్రీనివాస్ గౌడ్ కు కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పీఠం ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు కార్యకర్తల పరిశీలనలో తేటతెల్లమైనది.

## స్నేహితుడిని కుటుంబానికి ఆర్థిక సాయం



**బెజ్జంకి, అక్టోబర్ 19(ప్రజాదర్బార్):**

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన దొంతి శ్రీకాంత్ ఇటీవల కాలంలో మరణించిన సందర్భంగా తనతో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన మిత్రులు శ్రీకాంత్ కుటుంబానికి 50000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ స్నేహితులు మాట్లాడుతూ తమతో విద్యను అభ్యసించిన స్నేహితుడు శ్రీకాంత్ మరణం బాధించిందన్నారు. శ్రీకాంత్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ కుటుంబీకులు, స్నేహితులు, తదితరులు ఉన్నారు.

## పద్మల్ పురి కాకో ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**దండేపల్లి, అక్టోబర్ 19 (ప్రజా దర్బార్) :**

దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలోని ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ పద్మల్ పురి కాకో ఆలయంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడయ చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, నాయకులు రేణి శ్రీనివాస్ యాదవ్, రమణయ్య, గుర్రాల నరేష్, ఎల్తపు సుభాష్, గొల్లపల్లి అజయ్ గౌడ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దండారి ఉత్సవాలు





**దండేపల్లి, అక్టోబర్ 19(ప్రజా దర్బార్) :**

దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలోని శ్రీ పద్మల్ పురి కాకో ఆలయంలో దండారి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. దండారి ఉత్సవాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ ల నుండి అదివాసీలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు జరిపి తమ కుటుంబాలను చల్లగా చూడమ్మ అంటూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చేసిన గుస్సాడి నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## విద్యార్థిని ప్రసన్న గాయపడ్డ విషయం తెలుసు కొని హాస్పిటల్ ఖర్చులకు సహాయం అంద చేసిన గుజ్జల మహేష్



**తలకొండపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి అక్టోబర్ 19**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు సోమవారం సాయంత్రం తమ స్వగ్రామం మాదాయపల్లి వెళ్లేటప్పుడు ప్రవేట్ పాఠశాల బస్సు అతివేగంతో రావడంతో బులోరో వాహనంలో వెళ్తున్న విద్యార్థినిలు, మది గట్ల ప్రసన్న, గుల్ల గౌతమి ఇద్దరు చేతులు ఫ్యాక్చర్ అవడంతో ప్రసన్న గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ వెల్జాల్ మరియు మాదాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ హాస్పిటల్ లో ప్రసన్నను పరామర్శించి హాస్పిటల్ ఖర్చుల కోసం 5000 రూపాయలు సహాయం చేశారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎం.ఎ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టీ .కృష్ణయ్య గౌడ్, మాదాయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏ.శ్రీనివాస్ గౌడ్, మది గట్ల యాదయ్య ,చిల్కం ఆంజనేయులు టీ భాస్కర్, ముదిగొండ అశోక్, తది తరులు పాల్గొన్నారు.

# ప్రకృతి అందాలు

కవిత శీర్షిక(6)

ప్రకృతి అందాలు మానవాళికి - ఆనందా కెరటాలు.

ప్రకృతి అందాలు మానవళి జీవరాశులకు కల్లా కపటం లేని ఆనంతం.!!
ఈ విశ్వంలో ప్రకృతి అందాలు గాలి వీణ రాగాలై వీస్తుంది.!!



ఆకాశ మబ్బుల నుండి చినుకు జల్లులు నాట్యం చేస్తూ ధారలుగా పడుతున్నది.!!
తూర్పు దిక్కున ఉదయించే సూర్యుని కిరణాలు ఈ కిరణాలే ప్రకృతికి కరెంట్ అయి వెలుగొందెను.!!
ఆకాశంలో చందమామ చల్లగా.. పున్నమి నాడు ప్రకృతిలో మానవళి జీవరాశులకు అమ్మ కుంకుమ బొట్టు లాగా ఆకాశంలో నడుస్తూ చిన్న చిన్నారులకు కనిపించను.!!
ఈ ప్రకృతి అందాలు ఆనంద బాష్పాలు ఏరులై ధారలై పారుతుంటే ...
అంతు చిక్కకడం లేదు కవికి వర్ణించడం .!!

కవిత రచన:
బంట్రోతు రామాంజనేయులు
ఎంఏ, ఎంఏ, బి.ఎడ్-సద్దలోనిపల్లి గ్రామం,
మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా.

# గ్రామస్తుల ఆర్థిక సహాయం



**నంగునూర్ అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన ఆవేటి వినోద్ తండ్రి గోపాల్ హౌసింగ్ లోన్ మరియు అప్పుల బాధతో మనస్తాపం చెంది నిన్న మధ్యానం ఇంట్లో ఎవరు లేని సమయంలో అప్పుల భారం ఎక్కువై ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది. వినోద్ భార్య రేఖ, కూతురు కీర్తన (4) కొడుకు అచ్చిత (2) లు ఉన్నారు. ఆ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకులు తలో వంతుగా ఆర్థిక సహాయం 12,000/- రూపాయలు జమ చేసి ఇవ్వడం జరిగింది. ఇలా ఫైనాన్స్ సంస్థలు ప్రజలను ఇబ్బందులకు గురి చేయద్దు అని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

### పాలమాకుల చైర్మన్ శ్రీ ఎల్లంకి మహిపాల్ రెడ్డి



**అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

ఈరోజు మండలంలోని కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, నర్మెట్ట మరియు మైసంపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంబించిన సందర్భంగా అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈసారి మద్దతు ధరను పెంచిన విషయం ప్రస్తావిస్తూ రైతులు తప్పనిసరిగా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లో మాత్రమే ధాన్యాన్ని అమ్ముకోవాలని మద్దతు ధర %ూ% గ్రేడ్ క్వింటాలుకి రూ. 2389. మరియు %దీ% గ్రేడ్ రూ 2369. పొందాలని రైతులకు సూచించారు. సెంటర్లకు కేటాయించిన మిల్లర్ల యజమాన్యంతో దిగుమతి విషయం మాట్లాడగా వారు ఈ దీపావళి తర్వాత ఒకటి రెండు రోజుల తర్వాత దిగుమతి చేసుకుంటామని తెలిపిన విషయం రైతులకు తెలిపారు. సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతూ ఈ రెండు రోజులలో కాంటాలు ప్రారంభించాలని లారీల విషయంలో కానీ, దిగుమతి విషయంలో కానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏవైనా ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, రైతులు, హమాలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

### కార్తీక మాసం పర్వదినాన నిత్యం దేవాలయాల్లో

# దీపారాధన ధూప దీప నైవేద్యాలు

### అందజేసిన. ఆమనగల్ మెడికల్ అసోసియేషన్ పాపిశెట్టి రాము

**ఆమనగల్ ప్రతినిధి అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

రంగారెడ్డి జిల్లాఆమనగల్లుమండలంలోని దేవాలయాల్లో దీపావళి పర్వదినాన ఎల్లప్పుడూ దీపారాధన జరగాలని ఆమనగల్ పట్టణంలోని దేవాలయాలకు మండల మెడికల్ అసోసియేషన్ సామాజిక సేవకుడు పాపిశెట్టి రాము అన్ని దేవాలయాలకు దీప నైవేద్యాలు అందజేయడం జరిగినది కార్తీకమాస పర్వదినాన దేవాలయాల్లో నిత్యము దీపాలు వెలగాలని దేవునికి అర్చనలు పూజలు చేయాలని నైవేద్యం సమర్పించాలని ఉద్దేశంతో దేవాలయాలకు పూజా సామాగ్రి అందజేయడం జరిగినదని పాపి శెట్టి రాము తెలిపారు నైవేద్యం అందజేయ కార్యక్రమంలో చిత్తరంజన్ దాస్ భాస్కర్ యాదయ్య శ్రీను నాయక్ పాల్గొన్నారు.



# చెస్ విద్యార్థిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రం లో ఇటీవల జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన డి.ఏ.వి స్కూల్ 9వ తరగతి విద్యార్థిని కేశిబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె భవ్యశ్రీ లక్ష్మిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు చిన్నారిని ఆశీర్వదిస్తూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని కోరుకుంటూ శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భవ్యశ్రీ లక్ష్మీ చిన్న వయసులోనే జాతీయ స్థాయికి చేరడం గర్వకారణమని ఆమె ప్రతిభ





అశ్వారావుపేట పట్టణానికి ప్రత్యేక గౌరవం తీసుకువచ్చిందని. వచ్చే నెల నవంబర్ లో దేశ రాజధాని ఢిల్లీలో డి ఏవి స్పోర్ట్స్ అకాడమీ నిర్వహించే జాతీయ చెస్ టోర్నమెంట్లో కూడా విజయాన్ని సాధించి మన పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని నా సపోర్టు ఎప్పుడూ భవ్యశ్రీ లక్ష్మీ కి ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ స్థాయికి తమ కూతుర్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వగ్గెల పూజ, మందపాటి రాజమోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, చిట్లూరి ఫణింద్ర, గూడవర్తి వెంకటేశ్వరరావు, బజారయ్య, చిన్నబ్బాయి,తాళం సూరి,నక్క రాంబాబు,గోవిందు, బుజ్జి బాబు,సోమాని రమేష్, ధర్మ, సత్యనారాయణ, శ్రీను,చరణ్,అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు కాల్చడంలో 108 సర్వీస్ సూచనలు

### ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్






**వనపర్తి అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**

దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 108 జీవీకే ఈఎంఆర్ఐ హైదరాబాద్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కాంతుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుతూనే నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని 108 ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్ ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరాల అనుభవాల ఆధారంగా దీపావళి పండుగ సమయంలో 5 నుండి 10 శాతం వరకు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని 108 సంస్థ అంచనా వేసిందన్నారు. ముఖ్యంగా టపాసుల వల్ల కాలిన గాయాలు, రోడ్డు ప్రమాదాలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. ప్రస్తుత సగటు కంటే పండగ రోజు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా 256 నుంచి 300 కు పైగా ప్రమాదాల జరుగుతున్నట్లు గణంకాలు తెలుపుతున్నాయని వారన్నారు. కాలిన గాయాలు, గాలిలో విష వాయువుల వల్ల శ్వాసకోశ సంబంధిత కేసులు 120 నుండి 150 పైగా పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. పండగ రోజున పటాకులను సరైన విధంగా కాల్చకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. పండగపూట టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలను వారు సూచించారు. ఇంటికి దూరంగా టపాసులు పేల్చాలని, ధ్వని అధికంగా వచ్చే టప్పసుల్లను కాల్చకపోవడం మంచిదని, టపాసులు కాల్చే సమయంలో శరీరానికి వదులుగా ఉండే దుస్తులను, కాళ్లకు తప్పనిసరి చెప్పులను ధరించాలని, చిన్నపిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కళ్ళకు అద్దాలు, మాస్కులను ధరించాలని వారు సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రి ప్రాంతాలలో 108 అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచి 24 గంటలు సంఘటన స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు తమ బృందం సిద్ధంగా ఉందని వారు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 108 కు కాల్ చేయాలని తెలంగాణ ప్రజలకు ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

### అనుమతులు లేకుండా

# బాణాసంచా విక్రయాలు జరిపితే చర్యలు

### భద్రాచలం ఫైర్ స్టేషన్ ఆఫీసర్. జి.శ్రీనివాస్

### బాణాసంచా దుకాణాలలో నిబంధనలు పాటించాలి

### భద్రాచలం డివిజన్‌లో 15 బాణాసంచా దుకాణాలకు అనుమతులు



**భద్రాచలం/ భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ పరిధిలో 15 దీపావళి బాణ సంచా దుకాణాలకు (టపాసులు) అనుమతులు ఇచ్చామని భద్రాచలం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ తెలి పారు. భద్రాచలం పట్టణంలో ఎనిమిది దుకాణాలు, బూర్గంపాడు మండలంలో రెండు, సారపాక గ్రామంలో ఒకటి, చర్ల మండలంలో నాలుగు, మొత్తం 15 దుకాణాలకు అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఈ బాణాసంచా దుకాణాల దగ్గర ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇసుక మూతలు, బకెట్ తో నీళ్లు, గోనె బస్తాలు, ఫైర్ ఎక్స్ ట్రింగ్యూసర్స్ అందుబాటులో ఉంచుకొని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించి బాణాసంచా విక్రయాలు జరపాలన్నారు. బాణాసంచా కొనుగోలు చేయడానికి వచ్చిన కొనుగోలుదారులు సిగరెట్, చుట్టా, బీడీలు, లాంటివి కాల్చకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాణాసంచ దుకాణాల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ప్రమాదాలు సంభవించిన పూర్తి బాధ్యత దుకాణాలదారులే వహించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో చిన్న, చిన్న కిరాణా దుకాణాల్లో అనుమతులు లేకుండా దీపావళి బాణాసంచా టపాసులను అమ్ముతున్నట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. మందు గుండు సామాగ్రి కాల్చేటప్పుడు పిల్లలు, పెద్దలు, మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. టపాకాయలు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు, చెప్పులు ధరించి మాత్రమే కాల్చాలన్నారు. చేతుల్లో పేలకుండా కళ్ళల్లో కి పొగని రానీయకుండా తగు జాగ్రత్తలు పాటించాలి తెలిపారు. లక్ష్మీ బాంబులు, తారాజువ్వలు,రాకెట్ బాంబులు కాల్చేటప్పుడు ఇండ్లపై పడకుండా ఇండ్లలోకి దూసుకెళ్ళకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

# క్రికెట్ టోర్నీలో విజేత వంగ రవి యాదవ్ యువసేన

### కప్‌తో పాటు 50,0000ల ప్రైజ్ మనీ

### జట్టును అభినందించిన కుంజా సూర్య




**ఏటూరు నాగారం, అక్టోబర్ 19(ప్రజాదర్బార్):**

ఏటూరునాగారం మండలంలో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్లో వంగ రవి యాదవ్ యువసేన క్రికెట్ జట్టు లక్ష్మణ్ బాబు యువసేన జట్టు మీద ఫైనల్లో గెలిచి విజేతగా నిలిచింది. ఫైనల్లో గెలిచిన వంగ రవి యాదవ్ యువసేన క్రికెట్ జట్టును తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య రామ్ అభినందించి కప్పును మరియు 50,000/- రూపాయల నగదును అందించారు. అలాగే రెండవ బహుమతి గెలుచుకున్న లక్ష్మణ్ బాబు యువసేన జట్టుకు 25,000/- రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఫైనల్లో తలపడిన ఇరు జట్ల సభ్యులు,క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన అంబులెన్స్ సర్వీస్‌ను

# ప్రారంభించిన వైరా ఎస్సై రామారావు



**వైరా//అక్టోబర్ 19: ప్రజా దర్బార్**

వైరా పట్టణంలో సహాయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ను వైరా ఎస్సై పుష్పాల రామారావు గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యొక్క ముఖ్య ఉద్దేశ్యము వైరా మండల ప్రజలకు అత్యవసరం అంబులెన్స్ సౌకర్యం సహాయ హస్తం ఫౌండేషన్ ద్వారా ఫ్రీ సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది .ఈ కార్యక్రమంలో జ్వాలా పుల్లారావు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాంపెల్లి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీను, సెక్రెటరీ మాజీ సర్పంచ్ ఇలారపు వాసు, కోశాధికారి వేల్పుల కృష్ణయ్య, కార్య నిర్వాహన అధికారులు ఇండ్ల సురేష్ ,కాంపల్లి రాజేష్, ఇలారపు సంగమేశ్వర రావు మరియు చంగల నాగరాజు, ఎంద్రాతి ఉపేందర్ , మిద్దె నరేందర్ కొండ పాల్గొన్నారు.

### దశదినకర్మకి హాజరైన నర్సంపేట

# శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ (ప్రజాదర్బార్) అక్టోబర్19**

నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ కొద్దిరోజుల క్రితం మరణించగా దశదిన కర్మకి హాజరై చిత్రపటానికి పూలు వేసి, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. ఆయనతో పాటు నెక్కొండ, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు లౌడియా తిరుమల్, మాదాటీ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అణుముల శ్రీధర్ రెడ్డి, కర్ర చిన్నారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, చల్ల పాపిరెడ్డి, విజయ్, మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

### బాలలను పనిలో పెట్టుకుంటే

# కఠిన చర్యలు తప్పవు

### అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి. రాజలింగు




**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి అక్టోబర్19:**

బాలలను పనిలో పెట్టుకుంటే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి. రాజలింగు అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆదిలాబాద్ రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ (టపాసుల షాప్స్) వద్ద ఆదివారం షూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం అని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి. రాజలింగు , జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వన్ టౌన్ ఎస్ఐ సయ్యద్ ఇసాక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ...18 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని సూచించారు. క్రాకర్స్ షాప్స్ ప్రమాదకరమైనవన్నీ పనుల్లో పెట్టుకున్న సంబంధిత షాప్ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు.అనుకొని సంఘటన జరిగితే బాలలకు ఇబ్బందులు వస్తాయన్నారు. రెండు రోజుల పాటు శాఖ తరపున కూడా ఇక్కడ తనఖీలు చేస్తామన్నారు. ఎవరైన పనిలో పెట్టుకున్నట్టు తెలిస్తే శిక్షార్హులవుతారన్నారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారి మాట్లాడుతూ... బాలలను రక్షణ సంరక్షణ కల్పించేందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం పనిచేస్తుందన్నారు. ఆపదలు ఉన్న పిల్లల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098,100 కి నెంబర్ సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రాకర్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్, షూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ కె. వినోద్, ఫీల్డ్ సూపర్వైజర్లు కిరణ్, సౌజన్య, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ అనిల్, కేస్ వర్కర్ రామకృష్ణ ఉన్నారు.

### అల్వాల్‌లోని సత్యసాయి సేవా కేంద్రంలో

# సాయిబాబా శత జయంతోత్సవాలు



**అల్వాల్, అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)):**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతోత్సవమును మన రెండు తెలుగు రాష్ట్రములలో ప్రభుత్వములు రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవా సంస్థల అధ్యక్షులు పి. వెంకట్రావు పేర్కొన్నారు. ఆదివారం అల్వాల్ లోని సత్య సాయి సేవా కేంద్రంలో నిర్వహించిన సత్య సాయి బాబా జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా పారిశుధ్య కార్మికులకు ఫెసలిటేషన్ కార్యక్రమం జరిపారు. బాలవికాస్ విద్యార్థులకు "మన భవిష్యత్తు వర్తమానంలో మనం చేసే పనులపై ఆధారపడి ఉంటుంది." అనే విషయము పై వ్యాస రచన పోటీలు నిర్వహించగా సుమారు ముప్పై వేల మంది విద్యార్థులు పాల్గొనగా.. ఈ పోటీ వ్రాత పరీక్షలో ఉన్నతంగా వ్రాసిన విద్యార్థులకు ప్రశంశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర ప్రధాన పదాధికారులు, అల్వాల్ సత్యసాయి సేవా కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్‌లో మైనర్లు నడిపిన

# పది వాహనాలు సీజ్



**ఖానాపూర్, అక్టోబర్19 ప్రజాదర్బార్ :**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం పోలీసులు ప్రత్యేకంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేసి, సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. మైనార్లు నడుపుతున్న పది ద్విచక్ర వాహనాలు పట్టుకొని సీజ్ చేశారు. మైనార్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లితండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ఎలాంటి అనుభవం లేని మైనార్లు వాహనాలు నడపటం వలన ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డికి బూతులు.. ప్రతి పక్షాలపై

# తిట్లపై ఉన్న సోయి రైతుల మీద లేదు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**నంగునూర్ అక్టోబర్ 19 ప్రజా దర్బార్**
రేవంత్ రెడ్డి కి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పత్తి, మొక్క జొన్న రైతుల తిప్పలు కనపడటం లేదాయుద్ధప్రాదిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.అధిక వర్షాలు పడి ఇప్పటికే పత్తి రైతులకు దిగుబడి తగ్గి నష్టం.. ఉన్న పత్తి ని కొనక కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లకు మరింత నష్టం చేస్తుంది.పత్తి మద్దతు ధర 8వేల 100 ఉంటే ప్రభుత్వం కొనక దళారులకు రైతులు 5వేల 900 లకు అమ్ముకుంటున్నారు. ఈ ప్రభుత్వం పత్తి రైతు లకు క్వింటాలుకి 2వేల రూపాయలు నష్టం కలిగిస్తుంది.రాష్ట్రం లో 6లక్షల ఎకరాలు మొక్క జొన్న సాగు జరిగింది.మక్కలు మార్కెట్ లో పెట్టుకునో రైతు లు పడిగాపులు కస్తున్నారు.ఇప్పటికే 30%- 40% వరకు రైతు లు దళారులకు అమ్ముకుంటున్నారు.ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2420 దళారులకు అమ్ముకోవడం వలన క్వింటాలుకు 500 రూపాయలు నష్టం కలుగుతుంది.ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎకరానికి రైతులకు రూ. 10వేలు నష్టం వస్తుంది.బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో సకాలంలో మక్కలు కొన్నాం.మక్కలు చేతికి అందిన ఫలితం దక్కడం లేదు.సిఎం రేవంత్ రెడ్డి కి ప్రతి పక్షాల మీద నోరు పారేసుకునుడే తప్ప రైతుల మీద పట్టింపు లేదు.రెండు రైతు బందులు ఇచ్చిండు... రెండు రైతు బందులు ఏగొట్టిండు.సగం ఋణ మాఫీ చేసిండు సగం రుణ మాఫీ ఎగొట్టిండు.కౌలు రైతు లకు ఋణమాఫీ చేస్తా అని మాట తప్పిండుకెసిఆర్ ఉన్నప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఉండే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 3గంటల వరకే కరెంట్ ఇస్తున్నాడు. రైతులకు 11 గంటల కరెంట్ మాత్రమే ఇస్తుండు.వెంటనే పత్తి, మొక్క జొన్న కేంద్రాలను ప్రారంబించాలి. మొక్కజొన్న రైతులతో మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో నంగునూరు మండల బి ఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాగంటి సునిత గెలుపు

# తెలంగాణ అభివృద్ధికి మలుపు

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**
కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడితేనే సంక్షేమ పథకాలు అమలు చేస్తారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బోరబండ డివిజన్లో గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కచ్చితంగా గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని, ప్రజల మనిషిగా జూబ్లీహిల్స్ ప్రజలకు నిర్విరామంగా సేవ చేసిన మాగంటి గోపినాథ్ కు నియోజకవర్గ ప్రజలు గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించడమే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

### ఘనంగా కే.జీ.కే.ఎస్ 68వ ఆవిర్భావ దినోత్సవం



**మంగపేట, అక్టోబరు 19(ప్రజాదర్బార్):**
ఏజెన్సీలో రద్దు చేయబడిన గౌడ సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలని చెరుపల్లి కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానాలు మేకపోతుల వెంకటరమణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంఘం 68 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి గ్రామ గౌడ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు ఇవ్వాలని అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమిని ఇవ్వాలని అలాగే ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని ఏజెన్సీ గ్రామాల్లో రద్దు చేయబడిన సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు అన్నారు. ఏజెన్సీ గీత కార్మికులందరికీ సెప్టి మొకులు తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్, కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు గాజుల ఈశ్వరయ్య గౌడ్, గంట దేగరాజు గౌడ్, గంట చిట్టిబాబు గౌడ్, రామగాని నరేందర్ గౌడ్, ఓరుగంటి ఏడుకొండలు గౌడ్, అనపర్తి సమ్మయ్య గౌడ్, అనపర్తి శ్రీనివాస్ గౌడ్, అనపర్తి శేఖర్ గౌడ్, ఓరుగంటి రాంబాబు గౌడ్, బూర రాంబాబు గౌడ్, బూర సతీష్ గౌడ్, చెవుగాని సతీష్ గౌడ్, బత్తిని నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం, పంచారామ క్షేత్రాలు దర్శన యాత్రకు

# నాగర్ కర్నూల్ డిపో నుంచిఆర్టీసీ డీలక్స్ బస్సు






**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**
నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో నుంచితేదీ 30 అక్టోబర్ 2025 రోజున రాత్రి 8 గంటలకు నాగర్ కర్నూల్ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని ఆర్టీసీ డిఎం యాదయ్య ఒక ప్రకటనలు తెలిపారుతేదీ 31నవంబర్2025 రోజున అన్నవరం చేరుకుంటుంది. అన్నవరంలో సత్యనారాయణ స్వామి దర్శనం అనంతరము వ్రతములు నిర్వహించిన తర్వాత సామర్లకోటద్రాక్షారామం దర్శనం అనంతరం పాలకొల్లు లో బస ఉంటుంది తేదీ 01 నవంబర్2025 రోజున పాలకొల్లు లో దర్శనం అనంతరము భీమవరం, అమరావతి దర్శన అనంతరం మంగళగిరి చేరుకొని దర్శనం తర్వాత విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం ఉంటుందని అనంతరము తేదీ 02 నవంబర్2025 ఉదయం నాగర్ కర్నూల్కుచేరుకుంటుందిఇట్టి యాత్రకు చార్జీ పెద్దలకు ?3000 గా నిర్ణయించడం అయినది యాత్రకు పోయే ప్రయాణికులు ఈ క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించవలసినదిగా డిఎం తెలిపారు. 9490411590, 9490411591, TI-II NGKL.8374672967, [AMT-NGKL]: 7382824584, [DM-NGKL]: 9959226288

## సమాజ సేవలో ఎల్డర్స్

# రిక్రియేషన్ సొసైటీ ముందుంటుంది

### సొసైటీ అధ్యక్షులు డా. రామారావు




**కోదాడ,అక్టోబర్19(ప్రజాదర్బార్)**
సమాజ సేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యా, వైద్యం, క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుంది అన్నారు. విజ్ఞానం,వినోదం,ఆనందం, ఆరోగ్యం అంశాలే సొసైటీ కి ప్రధాన సూచికలు అన్నారు. సమాజంలో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు,రామినేని శ్రీనివాసరావు,కోశాధికారి తోట రంగారావు,జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్,ఇమ్మడి రమేష్, ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వరరావు,తుమాటి సురేష్ రెడ్డి,మాదాల శ్రీధర్,కనగాల బ్రహ్మయ్య,రిటైర్డ్ డిటి రమణ రావు,పార సీతయ్య, డాక్టర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్,సట్టు నాగేశ్వరరావు,గంధం బంగారు తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం

# ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి



**కోదాడ,అక్టోబర్19(ప్రజాదర్బార్):**
ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని కోదాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘ భవనం నందు ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం కోదాడ అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొని మాట్లాడుతూ సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించే ఆయుర్వేద వైద్యానికి ఆద్యుడు భగవాన్ ధన్వంతరి అని ఆయన సమాజానికి అందించిన ఔషధ సేవలను స్మరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఆలేటి గోపి,నాయి బ్రాహ్మణ ప్రముఖులు సురభి నరసయ్య,ఆలేటి పెద్ద సత్యనారాయణ,పాలూరు సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, గుడిమల్ల శ్రీహరి,ఆలేటి వెంకటేశ్వర్లు, వినకొల్లు శ్రీనివాస్,పిన్నెల్లి మురళి,మునగపాటి శ్రీను, తూముల రాంబాబు, తాడేపల్లి శ్రీనివాస్,ఆలేటి సహదేవ్, మార్కాపురం శంకర్,ఆలేటి సాయి కృష్ణ,తాడేపల్లి రాము, తాడేపల్లి అజయ్, సతీష్. అంజి, తూముల శివప్రసాద్,గురుస్వామి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మం కోసం పోరాడుతా

### మాజీ ఎమ్మెల్యే గువ్వల

**ప్రజా దర్బార్ బిజినేపల్లి. అక్టోబర్ 19**
ధర్మం కోసమే పోరాడుతానని. ముఖ్యమంత్రి జేజమ్మలు కూడా నన్నేం చేయలేరని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందని ఎద్దేవా చేశారు నల్లమల్ల ముద్దుబిడ్డ మన జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకుంటే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంతవరకు ఉన్నత స్థాయికి తీసుకొస్తారని కలలు కంటే ప్రజలకు చేసిందేమీ లేదన్నారు ప్రధాని మోడీ చేసిన వాగ్దానాల కన్నా పనులు మిన్న అందుకే ముచ్చటగా మూడోసారి ప్రధాని అయ్యారని చెప్పుకొచ్చారు టిఆర్ఎస్ పార్టీ పదేళ్లు పరిపాలించి ప్రజలకు ఏమి ఒరగబెట్టింది లేదని ఆయన చెప్పుకొచ్చారు టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గతంలో నల్ల మట్టిని అమ్ముకొని నల్ల మట్టి దొంగగా ఆయన మారారని చెప్పుకొచ్చారు ఈసారి అతనికి కరు కాల్చి వాత పెడితే ఓడిపోయారని గుర్తు చేశారు వచ్చే ఎన్నికల్లో 14 అసెంబ్లీ స్థానాలలో అదేవిధంగా రెండు పార్లమెంటు స్థానాలలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన గుర్తు చేశారు అంతకుముందు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి యువత భారీ ఎత్తున బిజెపి తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి భూషయ్య శ్రీరామ్ చంద్రకళ తిరుపతయ్య నారాయణ చారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి

# ఆర్థిక సహాయం



**మునుగోడు అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)**
మునుగోడు నియోజకవర్గం లోని సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామానికి చెందిన రామావత్ చందర్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.

ఇట్టి విషయం తెలుసుకున్న భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## మార్చాలలో ఘనంగా

# గ్యార్మి షరీఫ్ పండుగ



**కల్వకుర్తి అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)**
కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పండుగను నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సునీత వెంకట్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్,మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖాజమైనోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నిజాముద్దీన్,తాజుద్దీన్,మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో ఉపాధి హామీ పనులపై

# 15వ విడత సామాజిక తనిఖీ



**యాదాద్రి(తుర్కపల్లి) అక్టోబర్ 19(ప్రజాదర్బార్)**
తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఘనంగా నిర్వహించారు. అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గతంలో నిర్వహించిన పనుల తీరు, ఖర్చు చేసిన నిధులు మరియు కార్మికులకు చెల్లించిన వేతనాలపై సమగ్రంగా చర్చించారు. ఈ ప్రజావేదికలో ఉపాధి హామీ పనుల అమలులో పారదర్శకత, బాధ్యతాయుత విధానాలను పాటించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీఓ గీత రెడ్డి, అంబుడ్స్ పర్సన్ వీర మల్లు, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎస్ క్యూ సి పషియొద్దీన్, ఏఈపీఆర్ చక్రధర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పీ గోవింద్ కాశన్న, ఏపీవో ఎర్ర నారాయణ, ఈసీ యశోద, టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, సోషల్ ఆడిట్ బీఆర్పీఎస్, వీఎస్ఏ, మేట్స్ మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినులకు

# రాష్ట్రస్థాయిలో చోటు!

**యాదాద్రి(తుర్కపల్లి) అక్టోబర్ 19(ప్రజాదర్బార్)**
భువనగిరిలోని జూనియర్ కళాశాలలో ఈ నెల 14వ తేదీన నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ వాలీబాల్ సెలక్షన్లలో తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులు సత్తా చాటారు. అండర్-19 విభాగంలో జరిగిన ఈ ఎంపికల్లో, తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులైన అంజలి (సీఈసీ సెకండియర్) మరియు సౌమ్య (ఎంపీసీ సెకండియర్) లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థినులు ఈ నెల 19, 20 తేదీలలో సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులను తీర్చిదిద్దిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డిని కూడా ఆమె ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు తోటి విద్యార్థులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



## రహదారులపై పంట
# ధాన్యం ఆరబెట్టకండి

**ప్రమాదాలు నివారించండి**




**హుజురాబాద్ /వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**

వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కొన్ని గ్రామాల్లో రైతులు తమ వరి పంటను రహదారులపై ఆరబెట్టడం గమనించబడింది. రైతుల కష్టాన్ని, వారి శ్రమను గౌరవిస్తూ రైతు సోదరులు దేశానికి అన్నదాతలు కానీ రహదారులపై ధాన్యన్ని ఆరబెట్టడం వలన వాహనదారులు జారిపడడం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో బాధితులు కూడా మన రైతు కుటుంబాల సభ్యులే అవుతున్నారు. రహదారులు ప్రజా వినియోగానికి చెందినవని, వాటిపై వస్తువులు లేదా పంట ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, అది భారతీయ న్యాయ సంహిత (%దీచీ%-2023) సెక్షన్ 281, 285, 106(1),125(%ఖ%) ప్రకారం శిక్షార్హం. అందువల్ల ప్రజలందరూ, ముఖ్యంగా రైతు సోదరులు, తమ పంటలను రహదారులపై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలు ఆరబెట్టాలని విజ్ఞప్తి. ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యత. రహదారులను ప్రమాదరహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం.

# సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా

**చల్లంపల్లి గ్రామంలో విజయవంతంగా ముగిసిన**
**సుంకిరెడ్డి ఉచిత వైద్య శిబిరం సేవలు**
**300మందికిపైగా ఉచిత వైద్య పరీక్షలు పూర్తి**



**కద్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి అక్టోబర్ 19:**

కద్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన(ఐదవ) ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది ఈ ఉచిత శిబిరంలో చల్లంపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనగా,300 మందికి పైన విజయవంతంగా వైద్య పరీక్షలు పూర్తి చేసి, నిపుణులైన వైద్యుల



బృందంతో వారి రిపోర్ట్ మేరకు సలహాలు,సూచనలతో పాటు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే మా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి వెళ్తున్నామని చల్లంపల్లి గ్రామంలో మా ఐదవ క్యాంప్ నిర్వహణ చాలా సంతోషంగా ఉందని,ఇక్కడ దాదాపు 300 మంది వరకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించామని,అలాగే నిపుణులైన వైద్య బృందంతో వారికి తగిన సలహాలు సూచనలు అందిస్తూ వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేశామని, ఇంత పెద్ద ఎత్తున క్యాంప్ సేవలు వినియోగించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ,మా ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని తెలియజేశారు. అలాగే గ్రామస్తులు మాట్లాడుతూ మా ఆరోగ్య పరిరక్షణకు దృష్టిలో ఉంచుకొని మా గ్రామంలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి మా ఆరోగ్యానికి సంబంధించి అవగాహన కల్పిస్తూ,అవసరమైన సూచనలు చేయడంతో పాటు,ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా అందజేశారని,ప్రజల ఆరోగ్యం పట్ల విజన్ తో కూడిన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి,చల్లా మాధవ రెడ్డి,గోసుల తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్,చల్లా అమర్నాథ్ రెడ్డి,మాలే శ్రీశైలం గౌడ్,గడ్డం వెంకటేష్,మర్ల శ్రీశైలం యాదవ్,పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అభిప్రాయ
# సేకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

**యాదాద్రి(భువనగిరి) అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)**

భువనగిరి బైపాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి లతో కలిసి డిసిసి అధ్యక్షుడి ఎంపికపై జరిగిన అభిప్రాయ సేకరణలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డీసీసీ అభ్యర్థి ఎవరైనా సరే రాబోయే ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంజాల రామాంజనేయులు గౌడ్, తంగళ్ళపల్లి రవికుమార్, గోలి పింగల్ రెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సురగంటి సత్తిరెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, గడ్డం బాల్రెడ్డి, మంగ అశోక్, పంజాల శ్రీనివాస్ గౌడ్, భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నాపై దుష్ప్రచారం తగదు

**నా పట్టా భూమిలో నక్ష బాట లేదు**
**కొందరితో నాకు ప్రాణహాని ఉంది**
**రాకంచర్ల మాజీ సర్పంచ్ పెంటయ్య**



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, అక్టోబర్19(ప్రజాదర్బార్)**

నా భూమిలోకి వచ్చి నాపై నా కుటుంబ సభ్యులపై దాడిని నిలువరించే ప్రయత్నం చేస్తే తన పై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని రాకంచర్ల మాజీ సర్పంచ్ పెంటయ్య అన్నారు.ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా పుడూర్ మండలంలోని రాకంచర్ల గ్రామంలోని 73 సర్వే నంబర్ లో తమకు భూమి ఉందని,అందులో నుంచి నక్ష బాట లేదన్నారు.కానీ కొందరు అక్కడి నుంచి నక్ష ఉందంటూ తనపై దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు.రకంచర్ల రైతులు తమ పొలం నుంచి వెళ్లిన ఎం అనలేదని,కానీ హైదరాబాద్ రియల్టర్లు అయిన కొందరు నక్ష ఉందని అంటున్నారన్నారు.నక్ష భూమి ఉందని భూకాహిస్తూ అర ఎకరం పొలం నుంచే ఇతరులు వెళ్తున్నారని అన్నారు.తమ భూమిలోకి వచ్చి జంగయ్య,భూక్య నాయక్ తమ కుటుంబ సభ్యులపై దాడి చేసేందుకు వచ్చారని,అక్కడ వారి ఒక గుంట భూమి లేదన్నారు.చదువుకునే పిల్లలకు,అనాధాలకు సహాయం చేస్తానే తప్ప తను రౌడీయిజం చేయనని అన్నారు.తనకు శ్రీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తాజ్ హోటల్ యజమాని నుంచి ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. వారి పై తప్పకుండా కోర్టుకు వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకడనని తెలిపారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన
# కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 ( ప్రజా దర్బార్)**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. చీకటి నుంచి వెలుగులోకి చెడుపైన మంచి దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యులమధ్యజరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగాబాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగాజరుపుకోవాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

## 22 నుండి రామాలయంలో కార్తీక దీపారాధన,
# ఆకాశ దీపోత్సవం, కార్తీక మాస ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (ప్రజా దర్బార్)**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు ఈ నేల 22నుండి నవంబర్ నెల21వరకు ప్రత్యేకంగా సామూహిక కార్తీక దీపారాధన, సామూహిక కార్తీక ఆకాశదీపోత్సవం, పరమశివునికి ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు, సామూహిక విష్ణుసహస్రపారాయణం నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్‌అయ్యంగార్ తెలిపారు. ఈనేల 22 బుధవారం నాడు సాయంత్రం6:30గంటలకు సామూహికంగా కార్తిక ఆకాశదీపోత్సవం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నాడు ఉదయకాలంలో ప్రదోషకాలంలో పరమశివునికి ప్రత్యేక పూజలు భక్తులచే నిర్వహించినున్నట్లు తెలిపారు. కార్తీక ఆకాశదీపం అనంతరం ప్రతిరోజు సామూహికంగా విష్ణు సహస్ర నామ పారాయణం పఠనం చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేస్తారని అన్నారు. కార్తీక మాసంలో తులసి కళ్యాణం,శివపార్వతుల కళ్యాణం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సామూహిక కార్తిక దీపారాధనలో భక్తుల గోత్ర నామాల తోపాటు వేద మంత్రో చరణాల మధ్య నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొనాలని కోరారు.

# మోతుగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**జాతీయ రహదారిపై**
**బైకును ఢీకొన్న కారు**
**అక్కడికక్కడే ముగ్గురు మృతి**

**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మోతుగూడ గ్రామ సమీపం వద్ద ఆదివారం



రోజున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.



కాగజ్నగర్ మండలం వంజీరి గ్రామానికి చెందిన డోంగ్రే అనసూయ (32), ప్రజ్ఞశీల్ (4), చంద్రీ జగన్ (27) అక్కడిక్కడే మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. డోంగ్రే అనసూయ పిల్లలతో కలిసి తన సోదరుడు అయినా చంద్రి జగన్ తో పండుగ సందర్భంగా తన తల్లిగారింటికి వాంకిడి మండలంలోని బెండర గ్రామానికి కాగజ్నగర్ నుండి మోటార్ సైకిల్ పై వెళ్తున్న క్రమంలో మోతుగూడ గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై వెనుక నుండి వస్తున్న కారు ఒక్కసారిగా ఢీ కొట్టడంతో చంద్రి జగన్, డోంగ్రె అనసూయ, డోంగ్రే ప్రజ్ఞశీల్ అక్కడికక్కడే మృతి చెందారు. అనసూయ కుమార్తె కి తీవ్ర గాయాలు అవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదం నెలకొంది. కాగా ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతికి కారణం మైన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని అలాగే కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఇరుకుటుంబ సభ్యులు జాతీయ రహదారిపై కేటాయించి ధర్నా నిర్వహించారు. మృతుని కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు



# వర్షంతో... టెన్షన్

**బాణాసంచా వ్యాపారుల్లో గుబులు**
**వర్షాలపై ఆందోళన**
**ప్రభావంతో అమ్మకాలపైనే ఆందోళన**

**పాలేరు అక్టోబర్ 19 ప్రజా దర్బార్**

చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ఉత్సాహంగా జరుపుకునే టపాకాయల పండుగ సోమవారమే వెలుగులు, జిలుగులతో నిండే పండుగకు అటు వ్యాపారులు సిద్ధమయ్యారు. అయితే రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై.. ఆదివారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కూడా పడింది. దీంతో రూ.లక్షలు వెచ్చించి మందుగుండు సామగ్రి విక్రయాలకు తెచ్చి దుకా ణాల్లో నిల్వ చేసుకున్న వ్యాపారుల్లో టెన్షన్ నెలకొంది. అల్పపీడన ప్రభావంతో వాతావరణ మార్పులతో బాణసంచా వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ సంతోషాలతో జరుపుకునే దీపావళి పండుగకు ఈ ఏడాది జిల్లాలో బాణాసంచా దుకాణాలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చేందుకు ఇంటిల్లిపాది ఆసక్తి చూపుతారు.అయితే అల్పపీడన ద్రోణి కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ప్రకటన ఇప్పుడు అందరిలో టెన్షన్ కలిగిస్తోంది. జిల్లాలో ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి తదితర ప్రాంతాల్లో హోల్సేల్ దుకా ణాల్లో ఇప్పటికే పెద్దఎత్తున అమ్మ కాలు జరిగాయి. ఇక తాత్కాలికంగా అనుమతులు తీసుకుని ఎక్కడెక్కడ బాలసంచా విక్రహించేందుకు వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు.కూసుమంచి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో, తిరుమలాయపాలెం నేలకొండపల్లి మండల కేంద్రాల్లోని తదితర ప్రాంతాల్లో తాత్కాలిక దుకాణాలు ఏర్పాట్లు చేశారు.

**అమ్మకాలపైనే ఆందోళన**

ఈ దఫా దీపావళి సోమవారం రావడంతో ఆది,సోమవారాలు శెలవుదినాలు వచ్చాయి. దాంతో పండుగకు రెండు రోజులపాటు అమ్మకాలు బాగానే జరుగుతాయని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే వాతావరణ ప్రభావంతో అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఆందోళన వ్యాపారుల్లో నెలకొంది.




## లబ్ధిదారునికి లక్ష యాభైవేల రూపాయల ఎల్ ఓ సి ని
## అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, అక్టోబర్, 19

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మల్లుల చంద్ర శేఖర్ పంజాగుట్ట నిమ్స్



ఆసుపత్రిలో చికిత్స పొందుతు సందర్భంగా మరింత వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే ని కలసిన వెంటనే మంజూరు చేపించి లక్ష యాభైవేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది. అనంతరం లబ్దిదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సహా మంత్రి కి, మాజీ ఎమ్మెల్యేకూన శ్రీశైలం గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న
# వడ్డేపల్లి సూరి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజా దర్బార్):**



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ పట్టణం లోని తొమ్మిదవ వార్డుకు చెందిన గొల్ల లక్ష్మీదేవి ఆదివా రంనాడు బీపీ వచ్చి అనారోగ్యంతో బాధపడుతూ.. నిస్సహాయ స్థితిలో ఉండగా చలించిన వడ్డేపల్లి మున్సిపా లిటీ బి ఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి సూరి 108కు సమాచారం అందించి మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి మానవత్వం చాటు కున్నారు.ఇది గమనించిన చుట్టు పక్కల ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేసి సంతోషించారు.

## శ్రీ శోభ డెంటల్, ఇంప్లిమెంట్ సెంటర్‌ను
## ప్రారంభించిన శ్రీరాములు అందెల

**రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థ ఎన్నికల కన్వీనర్**
**మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్. అందాల శ్రీరాములు**



**ప్రజా దర్బార్ కందుకూర్ మహేశ్వరం అక్టోబర్ 19**

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శోభ డెంటల్ %ద% ఇంప్లిమెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిరంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములులి గారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా. తుక్కుగూడ పట్టణంలో ఇలాంటి హాస్పిటల్లో ఎన్నో రావాలని ఇంకా ఎంతో డెవలప్మెంట్ కావాలని ఫీచర్సీతో హైదరాబాదులో ఉన్న హాస్పిటల్ కంటే మిన్నగా పట్టణం డెవలప్ కావాలని అందెల శ్రీరాములు బిజెపి ఇన్చార్జి అన్నారు. అనంతరం.యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్లు రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రయ్య గౌడ్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్డ. వైద్యులు . వైద్య సిబ్బంది. తుక్కుగూడ గ్రామం గ్రామ పెద్దలు దితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల
## పరిష్కరించడమే నా లక్ష్యం

**బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి**
**చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి.**

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, అక్టోబర్,19**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గార్డెన్ బస్తీ కాలనీలో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలనీ వాసులు తెలియజేయడంతో, కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో, కాలనీ అధ్యక్షులు ఉప్పల వేణుగోపాల్,నీరుడు రాజేష్,నార్లకంటి ప్రతాప్,శారదా,అనిల్ కుమార్,సురేష్,నర్సింగ్ రావు,అప్పి రెడ్డి,సత్యనారాయణ,శ్రీనివాస్,భాస్కర్,శ్రీకాంత్,మహేష్, సందీప్,భరత్,సాయి కుమార్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద ఉత్సాహాల మధ్య దీపావళి పర్వదినం నిర్వహించుకోవాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా, కలెక్టరెట్, అక్టోబరు19 (ప్రజాదర్బార్):** దీపావళిని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ మను చౌదరి అన్నారు. దీపావళి పర్వ దినాన్ని మేడ్చల్ ,మల్కాజిగిరి జిల్లాలోని ప్రజలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆనందో త్సాహాల మధ్య జరుపుకోవాలని ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కలెక్టర్ మను చౌదరి ఆకాంక్షించారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని, అలాగే బాణసంచా విషయంలో పిల్లలపట్ల ,పెద్దలు అప్రమత్తత వహిస్తూ,దీపావళి రోజున లక్ష్మీ పూజ చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాని కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ ప్రచారంలో పాల్గొన్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి




**యాదాద్రి(భువనగిరి) అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో క్లస్టర్ ఇంచార్జ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి బొరబండ డివిజన్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ నీ గెలిపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, పాలెపాటి రవికుమార్, దండ బోయిన బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**యాదాద్రి(భువనగిరి) అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)** దీపావళి పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదివారం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరితో కలిసి, జిల్లా ప్రజలందరూ సంతోషం గా జరుపుకోవాలని, జీవితాల్లో సరికొత్త వెలుగులు చీకట్లు తొలగి, చిరు దివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలు వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్న అని అన్నారు.



## శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తుక్కుగూడ

### శ్రీ శోభా. ఇం ప్లాంట్. సెంటర్. తుక్కుగూడలో నూతనంగా ప్రారంభించిన కిచెన్న లక్ష్మారెడ్డి



**ప్రజాదర్బార్ కందుకూరు మహేశ్వరం. అక్టోబర్ 19** రంగారెడ్డి జిల్లా కందుకూర్ మహేశ్వరం నియోజక వర్గంలోని తుక్కుగూడ లో నూతనంగా ప్రారంభించిన శ్రీ శోభా ఇంప్లాంట్ సెంటర్ డెంటల్ హాస్పిటల్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ప్రారంభిం చారు అనంతరం. చిన్నపిల్లలకు చిరుతిళ్లు చాక్లెట్లతో అనేక దంత సమస్యలు వస్తున్నాయని వాటిపై దంత వైద్యులు అవగాహన. కల్పించాలని.సూచించారు అనంతరం. ఫ్యూచర్. సిటీ తో తుక్కుగూడ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య బృందం. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు తుక్కుగూడ గ్రామం పెద్దలు పాల్గొన్నారు.

## తగ్గిన ఎలక్షన్ హడావుడి అయోమయంలో ఆశావహులు

**జన్నారం, అక్టోబర్ 19 (ప్రజాదర్బార్)** స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఒక్కసారిగా చల్లారిపోయింది. నిన్న మొన్నటి వరకు నేనే జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్ అంటూ ప్రచార బాట పట్టిన ఆశావహులు ఇప్పుడు అయోమయంలో పడిపోయారు. రిజర్వేషన్లు మారుతాయా? మళ్లీ జాబితా మారుతుందా? అనే అనుమానాలు వారిని వేధిస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుందో తెలియక, నేతలతో పాటు కార్యకర్తలు కూడా గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో జెడ్పీటీసీ ఎంపీటీసీ, సర్పంచ్ పదవులపై సమీకరణాలు మారిపోగా, రిజర్వేషన్ మార్పులపై ఇంకా స్పష్టత రాకపోవడం ఆందోళనకు దారి తీసింది.

## కస్తూరిబా బాలికల పాఠశాలను ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 19 (ప్రజా దర్బార్ )** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను( 9 నూతన తరగతి గదులు, 36 బాత్ రూములు, రెండు ఎకరాల పాఠశాల మొదలైనవి) కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. తమ పాఠశాలను సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది కోలాటాలతో, నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. గుమ్మడికాయ కొట్టి తరగతి గదులను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ప్రారంభించి, విద్యార్థినిలకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేశారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు నియోజకవర్గ ప్రజలందరిది అని, విద్య, వైద్య విషయంలోనే కాదు ఏ సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మునుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినిలు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ, ఈ ప్రాంతానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థినులను కోరారు. విద్యార్థినులను ప్రోత్సహించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందని, రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో తల్లిదండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో ఒక లక్ష రూపాయలు సహాయంగా డిపాజిట్ చేస్తున్నారని ఆమె తెలిపారు. నియోజకవర్గ ప్రజలు కొంతమంది నన్ను ఎంపీగా పోటీ చేయమని కోరారని, సేవ చేయాలంటే పదవులు అవసరం లేదని మంచి మనసుంటే చాలు అని ఆమె అన్నారు. అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మునుగోడు నియోజకవర్గం లో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, నేను ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెప్పినప్పుడు నాకు చాలా బాధ కలిగిందని ఆయన అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 10,000 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 1500 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని, మునుగోడు ప్రజల తరఫున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆడపిల్లలంటే మహాలక్ష్మి అని, త్యాగానికి మంచి పేరు మహిళలు అని, ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది ఏదీ లేదన్నారు. నేటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసినా తక్కువేనని ఆయన అన్నారు. చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని, చదువు విషయంలో పిల్లలపై ఎక్కువ ఒత్తిడి తీసుకురావద్దని, చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు తల్లిదండ్రులకు కూడా ఉందని ఆయన అన్నారు. మద్యం, డ్రగ్స్ తో యువత పెడదోవ పడుతున్నారని, అందుకే ఒకవైపు టీచర్లు మరోవైపు తల్లిదండ్రులు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటూ పిల్లల్ని అనుక్షణం పరిశీలించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిచిత పరిశీలన ఉండాలని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిగతా పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం కష్టపడదామని, ఇక్కడున్న మహాలక్ష్మి లందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులందరూ క్రమశిక్షణతో చదువుకోని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థినులను కోరారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, 14 మంది సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు వస్తున్నాయని నా దృష్టికి తీసుకొచ్చారని, ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ళ వేతనాల పెంపు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం వాళ్ల వేతనాలు పెంచే వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వాళ్ళ అకౌంట్లోకి 5000 చొప్పున 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి ప్రజా దర్బార్ ప్రతినిధిఅక్టోబర్ 19 :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల అంజయ్య(48), అనే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం కొబ్బరి చెట్టు పైనుంచి కిందపడి నడుముకు కాలు ప్యాక్చర్ కావడం జరిగింది. ఇటీవల అతను శరీరానికి ఇన్ఫెక్షన్ గురై అకస్మాత్తుగా ఆదివారం ఉదయం ఇంటిలో మృతి చెందాడు. విషయం స్థానిక నాయకులు శంకర్ ద్వారా తెలుసుకుని ఉప్పల చారిట్రబ్బుల్ ట్రస్ట నుంచి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య దరువుల లక్ష్మమ్మ, కుమారుడు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దరువుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ షానమని నరేష్ రాజ్, ఈశ్వర్ గౌడ్, దరువుల రజనీకాంత్,రామచంద్రయ్య, , గోపాల్ ,యాదయ్య, పాండు( బద్రి), దశరథం, నవీన్, మహేష్, వెంకటయ్య, రాములు, గణేష్, మహేష్ ,సంపత్, విజయ్ ,కృష్ణ ,చిన్న యాదయ్య, చిన్న రాములు ,పెంటయ్య ,లక్ష్మయ్య తదితరులున్నారు.

## సామాజిక కార్యక్రమాలకు, ఉత్సవాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్,



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, అక్టోబర్,19** కుత్బుల్లాపూర్ డివిజన్ బీరప్ప నగర్లోనీ కామరాతి బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నూతనంగా తన సొంత ఖర్చుతో నిర్మించేస్తున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఉత్సవాలకు, సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. భవన నిర్మాణం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎన్ని నిధులైనా వెచ్చించి భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. అంతకముందు కామరాతి బీరప్ప దేవాలయంలో ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీరప్ప దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, కురుమ సంఘం చైర్మన్ నార్లకంటి నాగేష్, ప్రెసిడెంట్ చంద్రయ్య నార్లకంటి, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, కోశాధికారి నార్లకంటి విష్ణు, పెద్ద కుర్మ గొరిగె యాదయ్య, షెల్లోజి గొరిగె సత్తయ్య, నార్లకంటి పెంటయ్య, ఉలిపి మల్లేష్, నార్లకంటి దుర్గయ్య, ఉలిపి సత్తయ్య, నార్లకంటి నరసింహ, దుర్గయ్య, నార్లకంటి బాలయ్య, నల్ల ప్రసాద్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదు



**హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, అక్టోబర్ 19 (ప్రజా దర్బార్):** బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్, సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజకుమార్ జమ్మికుంట బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదని బీసీ ఉద్యోగస్తుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన జమ్మికుంట బంద్ స్వచ్ఛందంగా, సంపూర్ణంగా జరిగిందని వారు తెలిపారు.

ఈ బందుకు సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థల, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, పట్టణ, మండల ప్రజలకు, కాంగ్రెస్, బిజెపి, సీపీఎం, సిపిఐ ,ఎస్సీ కుల సంఘ నాయకులకు, సహకరించిన ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం చాలా సంతోషం అన్నారు. సుప్రీంకోర్టుకు అగ్రకులాలకు చెందిన ఒక వ్యక్తి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వరాదని పిటిషన్ వేయడంతో కోర్టు కొట్టి వేయడం బాధాకరమన్నారు. అయితే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనియెడల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారన్నారు.

మరి ఈ పోరాటము ఏ పార్టీ పైన చేస్తున్నారని కొంతమంది మేధావులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు 19 శాతం, బీసీలకు 50 శాతము మొత్తము 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రంలో రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రత్యేకమైన కమిటీ వేసి ,దానిపై అధ్యయనం చేసి, తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమ్మెటస దానందం, దాసరి రామ్మూర్తి గౌడ్,ధర్మల శంకర్ ,రావుల తిరుపతి,గండి రంజిత్ కుమార్, కైలాసకోటి సమ్మయ్య,రా చమల్ల రవి, బూరుగుపల్లి రాము,ప సునూట శ్రీమల్లికార్జున్, బూరుగు పల్లినాగరాజు,షనగొండ శ్రీనివాస్, రావుల రాజేందర్, రావుల అంజి పాల్గొన్నారు.







Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com